13-4-63

ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం ★ Regd A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

110583

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–50
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–20

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు	కాలం అం॥ 16	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలు	,,	3-00
కంజునీలు చెందరు కోరు నోటీసులు	,,	6-00
కంపెని అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 3 సంచిక 189 * సికిందరాబాద్ 13-4-1963 శనివారం * 6 పేజీలు 7 నయా పైసలు

మదరాసుకు నీరు తరలించే ఖర్చులో భాగం పంచుకోజాలము

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విస్పష్ట ప్రకటన

సరఫరాకాల్వలను దారిలో ఇరిగేషన్‌కు వీలుగా నిర్మించాలన్నదే తమ అభిమతమని వివరణ

మద్రాస్, ఏప్రిల్ 12 (పి టి ఐ)

కృష్ణానదిను డి మదరాస్‌కు మంచినీరు సరఫరా చేసే పథకాన్ని అమలు పరచడానికి యే వ్యయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలుపంచుకొనే అవకాశం లేదని ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి ఇక్కడ ప్రకటించారు

ఏటా వదిలోట్ల వ్యయంజరుగుతున్న బాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, కొత్తగా మంజూరు చేయబడిన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణం కార్యక్రమంలో నిమగ్నమై ఉంటున్నది కాబటి ఆంధ్రదేశ మదరాసుకు మంచి నీటి కాలువ నిర్మాణ పథకానికి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టే స్థితిలో లేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాలువ నిర్మాణ వ్యయంలో ఆంధ్ర ప్రదేశ్ కూడా భరించ గలగడానికి వీలుగా ప్రణాళిక మొత్తం కాక వేరుగా కేంద్రం రుణం మంజూరుచేసే పక్షంలో రాష్ట్రం తన భాగం వ్యయం భరించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రెండు రోజుల పర్యటన కార్యక్రమంపై ఇవాళ ఉదయం ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతున్న సందర్భంలో పై విధంగా అన్నారు

మద్రాసుకు నీటి యం పి. అడుగుల కాలువ నీరు సరఫరా చేయాలన్న సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందని. అయితే పథకం ఎప్పుడుప్రారంభమయ్యేది చెప్పలేనని ఆయనఅన్నారు

కాలువనిడివి నిర్ధారణ చేయడానికి జరపవలసిన ప్రాథమిక సర్వే, కాలువ పరిమాణం, పరిమాణం ఎంతవ్యయం భరించాలో తేల్చడం మొదలుగాగల అంశాలన్నీ ఇంకా తేలవలసి ఉన్నాయనికూడా ఆయనఅన్నారు ఇదంతా అయ్యేవరకు ఎంతకాలం పడుతుందో చెప్పలేము. అందులో కేంద్రం పూనిక వహించవలసిన అవసరంకూడా ఉంది.

కాలువ కేవలం మంచినీటి సరఫరాకే పరిమితం చేయడం సాధ్యం కాదు

కేవలం మంచినీటి సరఫరాకే కాలువను ఉపయోగించడం సాధ్యంకాదని, ఆంధ్ర మద్రాస్ ఉభయరాష్ట్రాలకూ ప్రయోజనకరంగా ఉండే విధంగా మార్గ పథకాన్ని రూపొందించి అమలు పరచాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు

మద్రాస్‌కు వెళ్ళే దారిలోగల ఆంధ్రప్రాంతం ఇరిగేషన్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలువ పరిమాణాన్ని నిర్ధారణ చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

నదీబోర్డుల నిర్మాణం

నదీబోర్డులు నిర్మాణం చేయాలన్న గుల్జారీలాల్ నందా సూచనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫారసు పై యాన్ని ప్రకటించలేదని శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

రైతుల ప్రయోజనాల రక్షణకు పార్లమెంటులో 'లాబీ' ఏర్పాటు

కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ)

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకై పార్లమెంటులో ఒక "లాబీ"ని ఏర్పాటు చేయాలని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు సూచించారు.

మూడు రోజులపాటు జరిగే గిరిజన ప్రాంతాభివృద్ధి పదమ్సకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన రైతులకు ప్రత్యేకంగా ఒక లాబీని పార్లమెంటులో ఏర్పాటు చేయకపోతే వారి ప్రయోజనాలకు రక్షణ ఉండదని అన్నారు.

ప్రధాని నెహ్రూ సందేశం

దేశంలోని కొండప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా శ్రద్ధవహించాలని ప్రధాని నెహ్రూ ఈ పదమ్సకు ఒక సందేశాన్ని పంపుతూ సూచించారు,

బ్రిటిష్ వారి పాలన రోజులలో ఈ ప్రాంతాల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం జరిగిందని. ఈ ప్రదేశాలలో కొండ రాకపోకల సౌకర్యాలను అభివృద్ధి పరచాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు

కొండప్రాంతాల ప్రజలకు జోహార్లర్పిస్తూ వారు కష్టజీవులని ప్రశంసించారు



నాగార్జునసాగర్ ఈ నెల 10 వ తేదీనాడు ఎనిమిది వాటాలుకల విజయవిహార్ అనే అతిథి గృహానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పుడు తీసిన ఫోటో ఎడమవైపు చిత్రంలో అతిథి గృహదృశ్యం.

పోచంపాడు ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు ఎట్టినష్టంవాటిల్లదు

శ్రీ ఎస్. బి. చవాన్ అంగీకారం

బెరంగాబాద్, ఏప్రిల్ 12 (పి టి ఐ)

ఆంధ్ర ప్రదేశ్ లో నిర్మించనున్న పోచంపాడు ప్రాజెక్టు నాందేడ్ లో నిర్మించే నిజామ్‌సాగర్ కాలువద్వారా మహారాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ యస్. బి చవాన్ ఇక్కడ నేడు పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

నిజామ్‌సాగర్ నుండి జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణానంతరం 50 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని. మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో లక్షయకరాల నీరు లభించగలదని శ్రీ చవాన్ ప్రకటించారు.

పంచదీగురించి కృష్ణా గోదావరి నదీజలాల గుల్జారీ కమిషను నివేదిక. కేంద్రప్రభుత్వ నిపుణులు కూడా మహారాష్ట్రకుండ ప్రాజెక్టుకు అంతరాయం కలుగలేదని శ్రీ చవాన్ అన్నారు.

ఈ ప్రాజెక్టుగురించి గుల్జారీ కమిషన్ నివేదికలో ఇదమిత్థంగా పేర్కొనని మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయినా మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాలకు కలిగే ప్రయోజనాలదృష్ట్యా ఈ ప్రాజెక్టును సమర్థించడానికి వీల్లేదని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టు కొనసాగవలసిన విదేశ యంత్రాలు దిగుమతిదేమంటే విషయం అడగగా ప్రభుత్వం అవసరమైన విదేశ మారక ద్రవ్యం సమకూర్చినపక్షం మూడవ ప్రణాళిక లోపలే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాగలదన్నారు.

ఇరిగేషన్ కిందికి రాగల భూమి తక్కువేఅని మంత్రి ఒప్పుకోలు

అత్యధికంగల మొత్తం నీటిని వినియోగించుకొన్నప్పటికీ రాష్ట్రంలోని మొత్తం భూమి 20 నుం 25 శాతం వరకు సాగుబడి కిందికి వచ్చే భూమి శాతం ఇతర అన్ని రాష్ట్రాలలో కంటే తక్కువగా ఉంది కాబట్టి వ్యవసాయ యోగ్యమైన భూమిపై ఒత్తిడి తగించక ప్రభుత్వానికి తప్పిందిలేదు.

అందువల్లనే మహారాష్ట్ర ప్రజల ఆర్థికస్థాయిని పెంచడానికి పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయవలసి వచ్చిందని శ్రీ చవాన్ స్పష్టీకరించారు.

నగరంలోస్థాపించనున్న రక్షణశాఖ లోహ పరిశోధనాగారం

శ్రీరఘురామయ్యచే స్థలం తనిఖీ

హైదరాబాదు, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ.)

రక్షణ శాఖ లోహ పరిశోధనాగారాన్ని స్థాపించడానికి హైదరాబాదులో నిర్ణయించిన స్థలాన్ని రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు తనిఖీ చేశారు. శ్రీ రఘురామయ్య వెంట రక్షణశాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ ఎన్. భగవంతం కూడా ఉన్నారు.

దేశరక్షణకుఅప్పుఇవ్వండి
దేశరక్షణ సర్టిఫికేట్లలో
మదుపు పెట్టండి

గిజెంగా విడుదలకు కాంగో పార్లమెంటు నిర్ణయం

లియోపాల్‌విల్, ఏప్రిల్ 12 (యు యస్. ఐ. డి. పి ఐ.)

కాంగోపార్లమెంటులో తీవ్రంగా కొనసాగిన చర్చల అనంతరం. ఆంటోనీ గిజెంగాను విడుదల చేయాలని నిర్ణయించారు.

గిజెంగా విడుదలై వెంటనే మాస్రాన్ తమపై మోపిన అభియోగాలకు సమాధానంచెప్పుకోవడానికి ఆయనకోర్టుకు హాజరు కావలసిన అవసరం ఉండదని కాంగో హైకోర్టు సంస్థ మాచించింది.

ఎగుమతుల నిమిత్తం ముడిచక్కెర ఉత్పత్తి

రాష్ట్రపంచదార పరిశ్రమలో ప్రధానాభివృద్ధి

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ఏ. యస్. యస్)

ఈ సంవత్సరం రాష్ట్రంలో చక్కెర పరిశ్రమలో జరిగిన అభివృద్ధిలో ప్రధానంగా చెప్పుకోతగ్గది ఎగుమతుల నిమిత్తం ముడిచక్కెర ఉత్పత్తి.

ఒక్క నిజాం షుగర్ ఫ్యాక్టరీలోనే ఈ ఏడు 2205.9 టన్నుల ముడి చక్కెరను ఉత్పత్తి చేసినట్లు ఫ్యాక్టరీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఉన్నప్పటికీ వారంతా వెంటనే తమ తమ యూనిట్లలోకి వెళ్ళి చేరడానికి ఉత్సాహాన్ని ప్రకటించారు.

ఉత్తర లావోస్ పట్టణం చైనా సేనల కైవసం

బాంగ్‌కాక్, ఏప్రిల్ 12 (రాయిటర్)

ఉత్తర లావోసియాలోని ముబాంగ్ సింగ్ పట్టణాన్ని రెండు బెటాలియన్ల కమ్యూనిస్టు చైనా సైనికదళాలు గత నెల 28 వ తేదీన కైవసం చేసుకున్నట్లు లావోస్ రాయబారి శ్రీ సాయింగ్ రత వాంగ్ నేడు తెలిపారు.

వియంటెన్ నుండి విన్న ఇక్కడకు వచ్చిన శ్రీ సాయింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, చైనా సైనికులు యింకా ముబాంగ్ సింగ్ పట్టణంలోని మిగతా ప్రాంతాలను ఆక్రమిస్తున్నారని అన్నారు.

లావోస్ కాటస్థానికి హామీ యిస్తూ దేనిని తెనిపా ఒప్పందాన్ని. ఉల్లంఘించినందునకు పాథెట్ లావోసు కమ్యూనిస్టు చైనాను ఆయన నిందించారు.

విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ప్రస్తుత పరిస్థితిని మెరుగు పరచడానికి లావోస్ మితవాద పక్ష నాయకుడు జనరల్ ఫౌమీనో పశాన్ చేయకలిగిందేమీ లేదని అన్నారు.

సైగాన్ వియట్ మిన్ సైన్యాలను లావోసునుండి గెంటివేసి ఆక్కడ శాంతి భద్రతలను నెలకొల్పాలిసిన బాధ్యత జెనిపా సమావేశపు 14 రాజ్యాలపైన ఉన్నదని అన్నారు.

జయజయ ధ్వనులతో భారత యుద్ధ ఖైదీల స్వదేశాగమనం

మక్‌మహన్ రేఖ ప్రాంతంలోఉద్విగ్నసన్నివేశాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (పి. టి. ఐ.)

బుధవారంనాడు చైనీయులు భారతరెడ్ క్రాస్ దళానికి అప్పగించిన 194మంది భారత యుద్ధఖైదీలు "భారత్ మాతాకీజై జై హింద్" అని నినాదాలుచేస్తూ మక్‌మహన్ రేఖనుదాటి భారత భూభాగంలోకి ప్రవేశించినట్టు చూచినవారు చెప్పారు.

భారత భూభాగంలోకి రాగానే వారిలో కొందరు మోకరిల్లి మాతృభూమిని చుంబించారు. మరికొందరు పవిత్రమైన మృత్తికను నొసట రాచుకున్నారు.

భారత యుద్ధఖైదీల తొలిబృందం అప్పగింతకు సంబంధించి జరిగిన క్లుప్త కార్యక్రమం మక్‌మహన్ రేఖకు ఒకటి రెండు మెట్లు అవల జరిగింది. విడుదల చేసినవారిలో అధికారులు ఎవరూలేరు వీరిలో సిక్కులు కుమయూనీలు, డోగ్రాలు మహార్లు, కొందరు గన్నర్లు ఉన్నారు.

అప్పగింత కార్యక్రమం పూర్తి కాగానే వారు భారత భూభాగంలోకి వచ్చారు సైనికులకు స్వాగతం చెప్పడానికి మిమ్మి తెగవారు పెద్ద సంఖ్యలో సరిహద్దు ప్రాంతానికి వచ్చారు. అటు చూచినా ఇటు చూచినా ఆలింగనం చేసుకొన్న దృశ్యాలు, పరామర్శించుకుంటున్న దృశ్యాలే.

జవానులు సుమారు 5 మైళ్ళు నడచి కిచ్ చేరారు అక్కడ వారికి ఫలహారాలు వేడి తేనీరు అందజేశారు

తేనీరు వేడి వేడి పూరీలను వారు ఎంతో ఇష్టంతో తిన్నారు పాలు పంచదార కలిపిన తేనీరు త్రాగడం వారికి ఐదు నెలల తర్వాత ఇదే మొదటిసారి ఆ సైనికులందరికీ భారత రెడ్ క్రాస్ దళం తలాఒకదుస్తుల జత మఖుర్ జాకెట్ స్నానాది నిత్య కృత్యాలకు అవసరమయ్యే వస్తువులు పంచిపెట్టు. విస్కట్లు బిడిపన్నిఇచ్చారు

వారిలో పెక్కుమంది బాగా అలసిపోయినట్టుగాను చిక్కిపోయినట్టుగాను

జై హింద్

వచ్చే వేసవినాటికి విద్యుచ్ఛక్తి రేషనింగ్ రద్దు

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12

నగరంలోను తెలంగాణా ప్రాంతంలోను విద్యుచ్ఛక్తి సరఫరాపై విధించిన రేషనింగును వచ్చేసంవత్సరం వేసవి కాలంనాటికి రద్దుచేయాలని సంకల్పించినట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి పథకాలను సత్వరంగా అమలుజరపడం, ఇప్పుడున్న విద్యుచ్ఛక్తి కేంద్రాల ఉత్పత్తి శక్తిని అభివృద్ధి పరచటంద్వారా విద్యుచ్ఛక్తి సరఫరా అవసరాలను తీర్చడానికి కృషిజరుగుతున్నదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

నేటి సాయంత్రం ఇక్కడ రాజా ఎలక్ట్రికల్ బోరామ్ ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు. అసెంబ్లీ డెప్యూటీ స్పీకర్ శ్రీ బానుదేవనాయక్ పథకు అధ్యక్షత వహించారు

వ్యవసాయ కార్యక్రమాలకు, పరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తికి సందర్భోట్ల యాపాయలు అవసరమని మంత్రి తెలియజేశారు.

సగరంలో టర్బోజెన్ జనరేటర్ల స్థాపన

రాష్ట్రానికి కేటాయించిన రెండు టర్బోజెన్ జనరేటర్లని నగరంలో స్థాపిస్తున్నారని ఆయన తెలియజేశారు,

విద్యుచ్ఛక్తిలోరతవల్ల రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు శీఘ్రవిఘాతం ఏర్పడినదని ఆయన అన్నారు. తృతీయ ప్రణాళికాంతానికి రాష్ట్రంలోవిద్యుత్శక్తి 600 మెగావాట్లకు పెంచించాలని ముఖ్యమంత్రి దృఢ నిశ్చయంతో ఉన్నారని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకై ప్రణాళికా కేటాయింపును 30 కోట్ల రూపాయల నుండి 92 కోట్లకు పెంచినట్టు ఆయన తెలిపారు.

మూడవ ప్రణాళికాంతానికి ప్రధాన పథకాలు పూర్తి

ఇప్పటి అంచనాల ప్రకారం. ఎగువ సీలేరు హైడ్రో ప్రాజెక్టు, రామగుండం థర్మల్ కేంద్రం విస్తరణ, కొత్తగూడెం విద్యుత్ పథకం మొదలైన ప్రధాన పథకాలు మూడవ ప్రణాళికాంతానికి పూర్తి కాగలవని భావిస్తున్నారు

(మిగతా 5 వ పేజీలో)

భారత ప్రభుత్వ వైఖరి పట్ల ఫిజో అసంతృప్తి

లండన్ ఏప్రిల్ 12 (ఎఫెక్)

వాగా ప్రాంతంలో యుద్ధవిరమణకు కారణమేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం నిరాకరించడంపట్ల వాగా విప్లవోద్యమ నాయకుడు ఫిజో తన నిస్పృహను వ్యక్తంచేశారు.

తన ప్రతిపాదనలను ప్రధానిని నెహ్రూ కుమార్తెకు సన్నిహితుడైన కెనెడీ ప్రాక్టీ నుండి తనకు ఇంకా పూర్తిగా అందలేదని ఫిజో అన్నారు. తనను బాగా బాయికుగిగా ప్రధానినెహ్రూ గుర్తించినా మానినా, నిరాకరించినా. వాగాప్రాంతంలో సంఘర్షణలు మాత్రం వెంటనే నిలుపుదల జరిగడం అవసరమని ఆయన అన్నారు.

లావోస్‌లో తిరిగి పోరాటం

వియంటెన్, ఏప్రిల్ 12 (ఏ.ఎఫ్.పి)

జార్జ్ మైదానానికి ఈశాన్యదిశన 15 మైళ్ళ దూరంలోగల పాంగ్ సవాన్ దగ్గర ఇవాళ మధ్యాహ్నం తిరిగి పోరాటం ప్రారంభమైందని అధికార వర్గాలవారు తెలియజేశారు.

పోరాటం వివరాలు వెంటనే తెలియలేదు పాంగ్ సవాన్ గ్రామం తటస్థ ప్రభుత్వానికి చెందిన జార్జ్ మైదాన ప్రాంతం పౌర విమాన విభాగం వారి కేంద్రంగా ఉంది నేటి ఉదయం వరకు పరిస్థితి ప్రశాంతంగానే ఉంది

అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్‌కు అనుమతి నిరాకరణ

అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్‌కు చెందిన ఒకబృందం నేడు జార్జ్‌మైదానానికి వెళ్ళేలోగా వారికి విమానాశ్రయం నుండి బయలు దేరడానికి అనుమతి నిరాకరించబడింది

ఆ బృందం ప్రయాణాన్ని రేపటి వరకు వాయిదావేసింది.

ప్రయాణం వాయిదా వేయడానికి కారణం తెలియలేదు ఈ విమానంలో పాథెట్ లావోసు తటస్థ ప్రభుత్వపై నికులు ముందులు తీసుకుపోవలసి ఉంది కూడా.

జార్జ్‌మైదానంలోని శరణార్థులు నష్టపోవలసి ఉన్నారు. జార్జ్‌మైదానం విమానాశ్రయంవద్ద ఇంకా 20 మంది స్త్రీలు పిల్లలు విమానం కొరకు ఎదురు చూస్తున్నారు.

ఈ తతంగమంతా గత శనివారంనుండి ప్రారంభమైనది. ఇక్కడికి తిరుగుతున్న వారిలో అధికభాగం తటస్థ పైన్యం అధికారుల భార్యలు పిల్లలు

పోచంపాడు ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు ఎట్టినష్టంవాటిల్లదు

శ్రీ ఎస్. బి. చవాన్ అంగీకారం

బెరంగాబాద్, ఏప్రిల్ 12 (పి టి ఐ)

ఆంధ్ర ప్రదేశ్ లో నిర్మించనున్న పోచంపాడు ప్రాజెక్టు నాందేడ్ లో నిర్మించే నిజామ్‌సాగర్ కాలువద్వారా మహారాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ యస్. బి చవాన్ ఇక్కడ నేడు పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

నిజామ్‌సాగర్ నుండి జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణానంతరం 50 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని. మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో లక్షయకరాల నీరు లభించగలదని శ్రీ చవాన్ ప్రకటించారు.

పంచదీగురించి కృష్ణా గోదావరి నదీజలాల గుల్జారీ కమిషను నివేదిక. కేంద్రప్రభుత్వ నిపుణులు కూడా మహారాష్ట్రకుండ ప్రాజెక్టుకు అంతరాయం కలుగలేదని శ్రీ చవాన్ అన్నారు.

ఈ ప్రాజెక్టుగురించి గుల్జారీ కమిషన్ నివేదికలో ఇదమిత్థంగా పేర్కొనని మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయినా మరాఠ్వాడా, విదర్భ ప్రాంతాలకు కలిగే ప్రయోజనాలదృష్ట్యా ఈ ప్రాజెక్టును సమర్థించడానికి వీల్లేదని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టు కొనసాగవలసిన విదేశ యంత్రాలు దిగుమతిదేమంటే విషయం అడగగా ప్రభుత్వం అవసరమైన విదేశ మారక ద్రవ్యం సమకూర్చినపక్షం మూడవ ప్రణాళిక లోపలే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాగలదన్నారు.

ఇరిగేషన్ కిందికి రాగల భూమి తక్కువేఅని మంత్రి ఒప్పుకోలు

అత్యధికంగల మొత్తం నీటిని వినియోగించుకొన్నప్పటికీ రాష్ట్రంలోని మొత్తం భూమి 20 నుం 25 శాతం వరకు సాగుబడి కిందికి వచ్చే భూమి శాతం ఇతర అన్ని రాష్ట్రాలలో కంటే తక్కువగా ఉంది కాబట్టి వ్యవసాయ యోగ్యమైన భూమిపై ఒత్తిడి తగించక ప్రభుత్వానికి తప్పిందిలేదు.

అందువల్లనే మహారాష్ట్ర ప్రజల ఆర్థికస్థాయిని పెంచడానికి పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయవలసి వచ్చిందని శ్రీ చవాన్ స్పష్టీకరించారు.

శ్రీనగర్ సమీపంలో బస్సు ప్రమాదం

పెక్కుమంది మృతి

శ్రీనగర్, ఏప్రిల్ 12 (పి.టి.ఐ.)

జమ్మూ నుండి శ్రీనగర్‌కు వెళుతున్న ప్రయాణికుల బస్సుకు "బిజ్‌బిహార్" కు 15 మైళ్ళ దూరంలో ఒక కాలువ వద్ద జరిగిన ప్రమాదంలో పెక్కుమంది ప్రయాణికులు మరణించి ఉంటారని భావిస్తున్నారు.

ప్రమాదం జరిగిన వెంటనే కాలువ నుండి రెండు మృత దేహాలను బైటకు తీసారు.

ప్రమాదస్థలికి రక్షక బృందాలు హుటాహుటిగా చేరాయి. యాత్రికులు లెయా ఈ సమాచారానికోసం కాశేదని ఇక్కడకుఅందినసమాచారంవల్ల తెలిసింది

4 కోట్ల అదనపు రుణం కోరడానికి నాగార్జునసాగర్ బోర్డు నిర్ణయం

హైదరాబాద్ ఏప్రిల్ 12 (పి టి ఐ)

పెద్ద కాలువలో రాతికట్టడం కార్యక్రమాన్ని తక్షణం ప్రారంభించే నిమిత్తం, రాష్ట్రప్రణాళికా పథకాల పరిధిలో భాగం కాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం నాలుగు కోట్ల అదనపు రుణసహాయం కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుటకు నాగార్జున సాగర్ కంట్రోల్ బోర్డు నిన్న నిర్ణయించింది.

డాంప్రాంతాలలో జరిగినకంట్రోల్ బోర్డు సమావేశానికి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అధ్యక్షతవహించారు.

బడ్జెట్ లో కేటాయించిన పదికోట్లకు తగినట్టు ఈ ఏడాదిలో పాగించవలసిన పనులకు సంబంధించిన కార్యక్రమాన్ని బోర్డు ఆమోదించింది

సమావేశానికి హాజరైన సభ్యులలో రాష్ట్ర ఇరిగేషను, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి ఎ. సి సుబ్బారెడ్డి ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి కేంద్రజల విద్యుత్ సంఘంప్రతినిధులు వున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై 1962-63 వ సంవత్సరంలో అయిన వ్యయం పదికోట్లపారూయలు.

పూర్తి కాకుండా మిగిలినప్పటినుండి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు మొత్తం 59 కోట్లు 17 లక్షలు ఖర్చు చేసారు.

గెస్ట్‌హౌస్‌కు ప్రారంభోత్సవం

కంట్రోల్ బోర్డు సమావేశం తర్వాత, ముఖ్య మంత్రి గెస్ట్‌హౌస్‌కు ప్రారంభోత్సవం జరిపారు. పర్ణ కండి మన్ సౌకర్యాలతో కూడిన ఈ గెస్ట్‌హౌస్‌లో ఒకే తడవ ఎనమండుగురు బసచేయడానికి వీలు ఉంటుంది విదేశ యాత్రికులకు పదుపాయాలతో కూడిన వసతి సమకూర్చడానికై గెస్ట్‌హౌస్‌ను నిర్మించారు. ప్రాజెక్టు స్థలంలో ఇది వరకే అయిదు గెస్ట్‌హౌస్ లు ఉన్నాయి.

ఈనెల 15 వ తేదీన త్రిభాషాసూత్ర అంచనాల కమిటీ తొలి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

త్రిభాషా సూత్రం అమలు తొలి సమావేశం ఈనెల 15వ తేదీన కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె. యల్. శ్రీమాలి అధ్యక్షతన యిక్కడ జరుగుతుంది

గత అక్టోబర్ లో జరిగిన రాష్ట్రాల విద్యామంత్రుల మహాసభలో త్రిభాషా సూత్ర అమలుపరచే విషయాన్ని గురించి పరిశీలించి యీ సమస్యపై సమగ్ర విచారణ జరిపే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని సిఫారసు చేసారు.

కమిటీ సభ్యుల నియామక విషయంలో కేంద్ర విద్యామంత్రికి సంపూర్ణ అధికారాలను ఈ సభ యిచ్చింది

దానిపై కేంద్ర విద్యామంత్రి ఈ క్రింది సభ్యులతో ఒక కమిటీనివ్వాలని చేసారు

శ్రీయుతులు దేవ్ కాంత్ బారువా [అస్సాం విద్యామంత్రి] పి వి జి రాజు [ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి] శక్తి పత్వలం [పంజాబ్ విద్యామంత్రి] ఆచార్య జగన్ సింగ్ యు పి విద్యామంత్రి] రాయ్ హరేంద్రనాథ చౌధురి [పశ్చిమ బెంగాల్ విద్యామంత్రి].

పంచాంగం
శనివారం
13.4.1963

శ్రీ శోభకృత్ సంవత్సర చైత్ర బహుళ చవితి సగలు 8-55 వరకు. అనూరాధ నక్షత్రం 2-8 వరకు. వర్జ్యం రాత్రి 6-32 మొదలు 10-19 వరకు. దుర్ముహూర్తం ఉదయం 8-24 నుండి 9-12 వరకు. అశుభ వారము కనుక తైలాభ్యంగనం పాల్గొనరాదు.

వ్యాపారస్తులకు: వెండి బంగారాలు తక్కువ పెట్టుబడులు మరియు నూనె దినుసులు తేజి. మిరియాలు పెరుగుతాయి.

రైతులకు: యోగి ఉడుకుడే వ్యవసాయపు పనులకు ప్రోత్సాహకరము. గాయములు తగులకుండా చూచుకోవలెను.

మంచి పేరు: దేవుని వృత్తి వ్యాపారాలకు, పథకాలకు రోగాలకు వ్యాయామ కార్యక్రమాలకు విద్యా వ్యాసంగాలకు మంచిది. ప్రయాణాలకు, మాతృ ప్రయత్నాలకు, అధికారులతో వ్యవహరించుటకు ప్రశస్తము

అదృష్ట సంఖ్యలు: 8—4—5.

ఆంధ్రభూమి

శనివారం, ఏప్రిల్ 13, 63

ఆశా జనక వార్త

రాష్ట్ర మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ ఢిల్లీ వెళ్ళి నట్లని వార్త తెచ్చారు ఆయన వివరించిన దానిబట్టి చూస్తే యీ సంవత్సరాంతంలోగా ఆంధ్ర ప్రత్యేక రైల్వే మండలం ఏర్పడడం సంభవమే కాక దాదాపు ఖాయమని తెలుస్తున్నది అనగా కేంద్ర ప్రభుత్వం ఒక నిశ్చయానికి వచ్చిందని కాదు: నిశ్చయానికి రావడానికి అహమద్ అలీగారి అభ్యర్థన తోడ్పడింది. కేంద్ర రైల్వే మంత్రి వెలిబుచ్చిన అభ్యంతరాలకు అవరోధాలకూ రాష్ట్ర మంత్రి పరిష్కారమైన జవాబులు చెప్పారు. ప్రత్యేక మండలం ఎందుకేర్పడాలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం మరీ మొండి వైఖరి అవలంబించి, హేతు వాదానికి వ్యతిరేకంగా వ్యవహరించదలుచుకుంటే తప్పకాడాడానికి కారణాలు లేకుండా పోతాయి.

రైల్వే మండలాలన్నిచిడులూ నెలయేళ్ళు కొడులూ వలె ప్రకృతి సృష్టించినవి కావు: పరిపాలన సౌకర్యం కోసం ప్రభుత్వం ఏర్పరచినవి. నదులగమనాన్నే మార్చడానికి మానవుడు ప్రయత్నిస్తున్నపుడు, రైల్వే మండలాలను ఏల మార్చరాదు? రాష్ట్రంలో రైల్వేలు మూడు వేర్వేరు మండలాలకు విభజింపబడి ఉన్నాయి. ఒకదాని ప్రధాన కార్యాలయం కలకత్తా; మరొకదాది మద్రాసు; వేరొకటి బొంబాయిలో. ఇలాంటి విభజనవల్ల అన్ని విధాలా అందరికీ ఇబ్బందితప్ప ఏ సౌకర్యము లేదు. ప్రయాణికులకు, వర్తకులకు రైల్వే సిబ్బందికి—అందరికీ బాధ

ఇందరిని బాధపెట్టి రైల్వే శాఖ సాధిస్తున్న దేమిటంటే వ్యయమే—ఏమీ లేదు ఆంధ్ర ప్రదేశ్‌ను వీలయినంత బాధపెడుతున్నామనే సంతృప్తి ఒక్కటే వాళ్ళకు మిగిలింది. వాళ్ళకు అదే ముఖ్యమేమో!

ఈ అవకతవక స్థితిని తొలగించి మూడు ముక్కలనూ కలిపి ఒక మండలంగా చేయమని ఎన్నేళ్ళ నుండో రాష్ట్ర ప్రజలు అడుగుతున్నారు; రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్నది ఎంత గోడవ చేసినా కేంద్రం పనిమీరాచలించడం లేదు. మొదట్లో ఎవరో రైల్వే మంత్రి—బహుశా తన అధికారాన్ని చూపించడం కోసం—వీలెదుపొమ్మన్నాడు, అంతేతగువాతి వాళ్ళందరూ అదేపాట రైల్వేమండలాలు సాక్షాత్తూ భగవన్నిర్మితమైనవి కనుక మార్చడానికి వీలులేదన్నట్లుగా మాట్లాడారు. మన వాదన విరుద్ధం పరిశీలించరు అర్థం చేసుకోరు; సాధక బాధకాలు గుర్తించరు.

ఐనా పట్టుదలగా అలాగడుగుతూ దడ మన ధర్మం కనుక అడుగుతూ వస్తున్నాము. ఐదు శాఖా మీర్ అహమ్మద్ అలీఖాన్ గట్టిపట్టు పట్టినచ్చు చెహా రేమో సమస్యను ఒకవైపు తిప్పి తెచ్చారు వెనుకటి అభిప్రాయాలన్నీ పోయి మరోకరణం సాధించారు. దేశరక్షణ కోసం కేంద్రం ఎప్పుడు కొత్త ప్రశ్నలు వేస్తున్నది సమృద్ధిగానీరు దొరుకుతూ దాకార్యాలయాలకు కావలసిన్న భవనాలు ఉన్నాయా—అలాటి ప్రశ్నలు వేస్తున్నది. ఖాన్‌గారు అన్నిటికీ చక్కని జవాబులు చెప్పి సంశయ నివృత్తి చేశారు.

ప్రత్యేక మండలం ఏర్పాటు చేయడం ఎంతో అవసరం. నిజానికింత వాదన అక్కర్లేకుండానే మార్పు ఏనాడో జరగవలసింది. ఐనా, ఎంతో భగీరథ ప్రయత్నం చేస్తే కాని కేంద్రం చలించదు "బ్యూరోక్రసీ"లో అంత మహత్మ్యం ఉంది.

ఐనప్పటికీ రాష్ట్ర రాజధాని మంత్రి గాని, రాష్ట్ర మంత్రి వర్గం గాని యిలాంటి తోటి సంతృప్తి పడరాదు కేంద్ర రైల్వే మంత్రిని ఒప్పించినంత మాత్రాన రైల్వే మండలం ఏర్పడినట్టు భావించరాదు. సుముఖ నిర్ణయానికి మండల అవతరణకూ మధ్య ఎన్నో నీడలు ప్రసరిస్తాయి. ఏ ఘట్టంలోనైనా హాయింతవరకూ సాధించిన కృషి తారుమారు కావచ్చు. అంచేత శ్రీ అహమద్ అలీఖాన్ యింతటితో ఆగిపోక కేంద్రం చలచలా కదలేటట్లు చూడాలి. ఆయన చేసున్న కృషికి వాణిజ్య సంఘాలూ ప్రయాణికుల సంఘాలూ ఇతర సంస్థలూ తమ కృషిని కూడా జోడించి బలపరచాలి. ఆయిన కృషి ఫలించి సుదూర భవిష్యత్తులో ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం ఏర్పడుతుందని ఆశిద్దాము.

కొత్త అరబ్బు సమాఖ్య: నాసర్ విజయం

1961 అక్టోబరులో సమైక్య అరబ్ రిపబ్లిక్ నుండి సిరియా చీలిపోయినప్పుడు యీ పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలో ఊహించినట్లుగానే సిరియా తిరిగివచ్చి ఈజిప్టుతో ఫెడరేషను ఏర్పరచుకున్నది. అంతేకాదు: వేటియునైటెడ్ అరబ్ రిపబ్లిక్ యింకా విస్తృతమై రెండు కాక మూడు రాజ్యాలు కలయికగా రూపొందింది. మూడవ రాజ్యం ఇరాక్ ఈ మూడు రాజ్యాల సమాఖ్య పశ్చిమాశియాలో (అనగా మధ్య ప్రాచ్యంలో) కొత్త రాజకీయ పరిణామాలను తీసుకువస్తుందనడంలో సందేహం లేదు. సుమారు పద్దెనిమిది మా సాల అనంతరం సిరియా తిరిగి ఈజిప్టుతో సమాఖ్య ఏర్పరచుకున్నది. దేశ చరిత్రలలో పద్దెనిమిది నూసాలు చాలా స్వల్పకాలం అంతిమ విజయం ప్రెసిడెంట్ నాసర్ దే అవుతుందని అప్పట్లో యీ పత్రిక చెప్పిన జోస్యం నేడు రూఢి అయింది

అరబ్బు జాతీయతకు యీ సమాఖ్య వల్ల కొత్త బలం వస్తుంది; ఇదివరకు జరిగిన పొరపాటు మళ్ళీ జరగకుండా ఉండడానికి గాను అదివరకటి కంటె కొద్ది తేడాతో నేటి సమాఖ్య ఏర్పడింది మూడు దేశాలకూ వేర్వేరు ప్రభుత్వాలు పార్లమెంటులు పోలీసు శాఖలు ఉంటాయి. కాని మూడింటికీ ఒకే రక్షణశాఖ విదేశాంగశాఖ దౌత్య సిబ్బంది శాఖ ఉండి వాటిని పర్యవేక్షించే ఫెడరల్ ప్రభుత్వం ఉంటుంది

ప్రెసిడెంట్ నాసర్ రాజకీయ విజ్ఞతకూ దూరదృష్టికీ ఘనజయంగా యీసమాఖ్య ఏర్పడింది ఇరాక్‌లో 'బాత్' సోషలిస్టులకూ నాసర్ అభిమానులకూ ఒప్పందం కుదిరి ఉండాలి అదే విధంగా బాత్ సోషలిస్టుల పాలబల్యాన్ని నాసర్ గురించి సామరస్యంగా యిచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాన్న మాట నాసర్ కలలు గంటున్న అరబ్బు సమైక్యతకూ అరబ్బు సోషలిజానికీ యిది ఘన విజయం.

అరబ్బు దేశాలలో యిక జోర్డాన్ సౌదీ అరేబియా-రెండే రెండు ఫ్యూడల్ రాజరికాలు మిగిలిఉన్నాయి. కొత్త సమాఖ్య అవతరణ ఈ రెండురాజరికాలకూ అక్కలో ఒకలేగా ఉండకతప్పదు అరబ్బు దేశాలను ఫ్యూడల్ అంధకారం నుండి రక్షించి యౌవనపు బలపు వెలుగులోకి తీసుకురావాలని ప్రెసిడెంట్ నాసర్ ప్రయత్నం జోర్డాన్ సౌదీ అరేబియా రాజరికాలకూ వాటికి ఆశ్రయించిన ఫ్యూడల్ వర్గాలకూ నాసర్ అభ్యుదయ భావాలు బొత్తిగా సరిపడవు అంచేత అరబ్బు యథాశక్తి ప్రతిఘటించి కొత్త సమాఖ్యనిచ్చిన్నల అవడానికి ప్రయత్నిస్తారు. కాని కాలప్రభావానికి ఎదురీతనెగ్గడ కల్లు; అరబ్బు దేశాలలో కొత్త చైతన్యం వచ్చింది. ప్రజలు విప్లవాత్మకమైన మార్పులు కోరుతున్నారు. అంచేత జోర్డాన్ సౌదీ అరేబియా రాజరికాలు అట్టే కాలం నిలబడలేవు.

పోగా అంతర్జాతీయంగా చూస్తే. కొత్త సమాఖ్య బ్రిటన్‌కు కొంత మనస్తాపం కలిగిస్తుంది. మధ్యప్రాచ్యం నూనె రాజకీయాలతో బ్రిటన్ స్వప్రయోజనాలు పెనవేసుకుని ఉన్నాయి. ఐనప్పటికీ, అమెరికాకార్యాలు వేర్వేరు కారణాలవల్ల నాసర్ నాయకత్వాన్ని సమర్థిస్తున్నాయి కనుక బ్రిటన్ ఏమీ చెయ్యలేదు.

పేరుమోసిన బందిపోటు ముఠాల నిర్మూలన

జయపూర్ ఏప్రిల్ 12 (పి. టి. ఐ.)

పాకిస్తాన్ సరిహద్దులలో జగమల్ సింగ్ మన్నాలాల్ అరెస్టు చేయడం ఈ నెల 8 వ తేదీన శాక్కర్ తేజ్ సింగ్‌ను శాశ్వతంగా తొలగించేయడంతోనే, వీరి నాయకత్వాన దోపిడి, హత్యలు కొనసాగిస్తున్న పేరుమోసిన రెండు బందిపోటు ముఠాలు పూర్తిగా నిర్మూలమయిపోయాయి.

రాజస్థాన్ సరిహద్దు పోలీసులు పాకిస్తాన్ రేంజర్స్ సంయుక్తంగా జరిపిన చర్యలతో ఈ బందిపోటు ముఠాల పిచ్చిత్తి ప్రారంభమయింది

ఈ ముఠాలలో మిగిలినవారు అక్కడక్కడా చెదురుపాటుగా దొమ్మీలు చేస్తున్నారు. వీరికోసం సరిహద్దుల కిరువైపులాఉన్న పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

ఏప్రిల్ 8 వ తేదీన జరిగిన బందిపోట్ల నిర్మూలన చర్యలలో శాకూర్ తేజ్ సింగ్‌ను పాకిస్థాని రేంజర్స్ శాల్చి వేసారు.

పాకిస్తాన్ పోలీసులతో జరిగిన సంఘర్షణలలో గాయపడి పారిపోయిన జగ్ మల్ సింగ్‌ను శీఘ్రంగా గాలించి పాకిస్తాన్ పోలీసులు నిన్నరాత్రి అరెస్టు చేశారు.

రైల్వే వారోత్సవం ప్రత్యేకవ్యాసం

ఆర్థిక వ్యవస్థలో డి. బి. కె. రైల్వే ప్రాజెక్టుల పాత్ర

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో నిర్మించవలసి ఉన్న మొత్తం 1000 మైళ్ళ కొత్త రైలు మార్గాలలో మూడో వంతు దాదాపు 350 మైళ్ళ రైలు మార్గం నిర్మాణం పని "దండకారణ్య జాలాన్ గిరి—గుబురు రైల్వే ప్రాజెక్టులు" అనే ఒక కొత్త సంస్థకు అప్పగించారు ఈ సంస్థ ప్రధాన కార్యస్థలం బాలేశ్వర్. ఇది 1962 నుంచి పని ప్రారంభించింది

ఈ ప్రాజెక్టులకు మంజూరయిన మూడు కొత్త రైలు మార్గాలు కొత్తవలస నుంచి బైలాడిల్ల వరకు 87 మైళ్ళ పొడవున రైలు మార్గం పనులు తిరుమల గిరితో ఈరోడ్ నుంచి రైలు మార్గం 81 మైళ్ళ పొడవున పీమ్లాగార్ల్ కిరుబురు రైలు మార్గాల నిర్మాణం పప్పగించడంజరిగింది పీమ్లాగార్ కిరుబురు రైలు మార్గం నిర్మాణానికి ఇనుప ఖనిజాలు దొరికే కిరుబురుగనుల దగ్గరకు వెళ్ళడానికి వీలవుతుంది

అటు కర్నాటకలోని స్థలకు తూర్పుతీరాన సెయిన్ లైనో కొంత దూరం రాయపూర్ - విజయనగరం లైనులో కొన్ని విభాగాలలోనూ అంట రైలుమార్గాల నిర్మాణం జాలేరులో ఆదుకి సొరంగాలు ఒక విశాలమైన మార్షలింగ్ యార్డు నిర్మాణం. నరాజీ వద్ద మహానదిపై వంతెన నిర్మాణంవంటి పనులు కూడా అప్పగించారు ఇవి ఒక పక్క దేశానికి చెందినవిగాకపోయినా అటు మధ్య ప్రదేశ్‌లోని బస్తర్ జిలాలనుంచి ఇటు ఒరిస్సా-బీహార్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బొనాయ్ పర్వత శ్రేణి వరకు వ్యాపించి ఉన్న మనిజాల ప్రాంతంలో ఈ సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంది ఈ కొత్త రైలు మార్గాల నిర్మాణం మూలంగా ఇపాటికు ఎగుమతిదేశే నిమిత్తం కిరుబురు రైలుదిల్ల గనులనుంచి పెద్ద మొత్తాలలో ఇనుప ఖనిజం విశాఖపట్నం రేవుకు దేర వేయడానికి వీలవుతుంది వీటిలో సంభార్ పూర్-తిరిల్ గర్హ్ పీమ్లాగార్ల్ కిరుబురు రైలుమార్గాల నిర్మాణం 1960 లో ప్రారంభించారు ఈ మార్గాలలో రవాణా నిమిత్తం కొన్ని రైళ్ళు ఈ సంవత్సరంలోనే నడపడం ప్రారంభిస్తాయి కొత్త రైలుమార్గాలు వచ్చే సంవత్సరం పూర్తిగా వినియోగంలోకి వస్తాయి

రైలుదిల్ల గనులనుంచి ఇనుప ఖనిజం రవాణా 1961 నుంచి ప్రారంభం అవుతుంది ఇందు నిమిత్తం కొత్తలైన రైలుదిల్ల రైలుమార్గం నిర్మాణం 1962 సంవత్సరం పూర్తి భాగంలోనే పూర్తి కాగలదని ఆశిస్తున్నారు రేవులో ప్రారంభించిన అత్యంత కష్టసాధ్యమైన రైలుమార్గాలలో ఇది ఒకటి పశ్చిమ గోదావరి నది దాని ఉపనదులు తూర్పున రాయపూర్ - విజయనగరం రైల్వే లైను పశ్చిమంగా ఉన్న 7,000 చ. మైళ్ళ విస్తీర్ణంగల ఈ ప్రాంతంలో రైలుమార్గం నిర్మించాలని చాలకాలంగా అనుకుంటూ వచ్చారు ఏనాటికో ఈ కోరిక ఇప్పుడు నెరవేరుతోంది

పూర్తి వివరాలతో కూడిన సర్వే మూలంగా ప్రస్తుత పథకమే అమలులో మైందని తేలినప్పటికీ ఇబ్బందులు పనులు ఎదుర్కొనవలసి ఉండటం రేతనిర్మాణ ఖర్చు బాగా పెరుగుతుంది తూర్పు సముద్రతీరం ఇతర పర్వత ప్రాంతాలను దాటడానికి మొత్తం సుమారు ఆరు మైళ్ళ పొడవున 43 వంతెనలకు సొరంగాలు త్రవ్వవలసి ఉన్నాయి ఎత్తున లోయలపైగా అనేక రైలు వంతెనలు నిర్మించవలసి కూడా ఉంది ఈ ప్రాజెక్టుపై పని 1961 లో ప్రారంభమైంది అధికభాగం మిట్టపల్లాలు కొండలు, లోయలు ఉన్న పాంత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చిన వ్యయ అంచనా వాటితో పోల్చి చూస్తే చాలా తక్కువే

జపాన్‌కు ఎగుమతిదేశే నిమిత్తం ఇనుప ఖనిజం రవాణా చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలోనే కాక అద్దేశ్యం పాంతంలో అందులోనూ ముఖ్యంగా దేశంలో ఉక్కు కార్మాగారాలు ఉన్న పాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఈ కొత్త రైలుమార్గాలు ఎంతో దోహదం చేస్తాయి

సస్తితవు ప్రణాళికలలోని కిరుబురు గనులనుంచి ఇనుప ఖనిజం పారంగా బొకారోలో నెలకొల్పడానికి ఉద్దేశిస్తున్న ఉక్కు కర్మాగారానికి రవాణా చేస్తాయి. ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రణాళికలో పాంతంలోనే కొత్త వలస-బైలదిల్ల రైలుమార్గం పూర్తి అయితే ఈ రవాణా సులభతరం అవుతుంది. ప్రస్తుతం ఉన్న రైలుమార్గాలమీద కిరుబురు గనులలో ఇలిపెకొత్త బొగ్గాలు రైలుమార్గం ఇనుప ఖనిజం బొకారోకు రవాణా చెయ్యడానికి

(మిగతా 8 వ కాలంలో)

వై. పి. కుల్‌కర్ణి
(డివిజినల్ రైల్వే ప్రాజెక్టుల జనరల్ మేనేజరు)



"ఆ మోతా ఎంటి సంసన్న దేశంలో కూడ ఈ నిరుద్యోగ సమస్యలాలా గొడవలు తెచ్చి పెడుతోంది. ఇక మన దేశమనగా ఎంత? చదువు పూర్తయి రెండేళ్ళన్నా అవలేదు అప్పుడేఉద్యోగం వచ్చి ని ఒళ్ళో వాలలేదు అని గాభరా పడిపోతే ఇక వేరేం చెప్పేది"అని విసుగున ఓదారుస్తున్నాడు సత్యం మందరాన్ని.

నిరాశలోనే ఆశను రగుల్చు కోవాలనే తాత్రయంతో మందరం వాస్తవికత తిరగ వేసూ. "ఉద్యోగాలకు దరఖాస్తులు కావలెను."అనే ప్రకటన కోసం గాలిస్తున్నాడు వాటి సంగతి ఎక్కడా కనపడక పోగా మరో చారుణమైన వార్త ఎవరో చెప్పినమీద చదివినట్టు కళ్ళపడింది" గుజరాత్ లో కిందటి సంవత్సరం నిరుద్యోగం మూలంగా, నిరాశకొంది మరణించిన వ్యక్తుల సంఖ్య పదైనిమిది"అని.

"వచ్చేవుడాది మన రాష్ట్రంలో ఈ విధమైన సేకరణజరిగితే వా పేరూ అందులో ఉంటుంది"అన్నాడు మందరం ఎటోచూస్తూ.

సత్యానికి జాలివేసింది. "ఛ ఛ! అదేంమాట ఇంతమందిమి ఇలాఉండి మధ్యే హుసేన్ సాగర్ దగ్గరకి వెళితే వలవేసి మళ్ళీ పట్టుకు రామా" అన్నాడు.

"ఇదుగో ఈ వార్త చూడు. ఈ విధెవరో హుసేన్ సాగర్‌లో పడి ఆత్మహత్య చేసుకోబోతుంటే అపి శిక్ష విధించ బోతున్నారట....ఇదొకటా పైగా జాలిపడడం పోయి" అన్నాడు మందరం భయంతో.

"మరేమిటనుకున్నావ్. బ్రతకడానికి హక్కు లేదనుకున్నవాడికి చావడానికిమాత్రం ఎలా ఉంటుందనుకున్నావ్! చావు బ్రతుకులు రెండూ మన చేతుల్లో లేవోయ్....ఇప్పుడు వేదాంతం జోలి మనకెందుకుగాని .... పోనీ ఈ ఆత్మయిక పరిస్థితుల్లో యుద్ధంలో చేరిపోరాదా!"—

"సరి— ఆ సలహా నువ్వు చెప్పలేదనే అంతవరకూ ఆగాం. నేను బాగా ఆరోగ్యంగా లేనట. ఇన్నాళ్లూ అందుకూ పనికి రానన్నారు."

"పోనీ వాకు డైవింగ్ బాగానన్నవు నమకుంటే .... అందుకూ అవకాశం లేకుండాపోయె ఈ బైలర్ బస్సులతో డైవర్ల విషయంలో అతి పొదుపు ఏర్పడిపోయింది .... చూస్తూ చూస్తూ ఉంటే మానవ ప్రయత్నానికి మించిన గ్రహబాధేదో నిన్ను పట్టి పీడిస్తున్నట్టు తోస్తోంది."

"చివరికిదా నువ్వు చెప్పేది....నువ్వు చెప్పిన గ్రహ బాధ ఒదిలేలోగా నాకు అన ఈ భూదేవి భారము కూడా వదిలి పోవచ్చు" అన్నాడు ఎంతో నిస్పృహగా మందరం,

దాంతో సత్యం గుండెల్లో మంచి ఒక్కుమ్మడిగా జాలి ఎగదన్ను కు వచ్చింది. "పిచ్చివ్యాసీ!.... ఆ దిగులు దులిపెయ్. చేతబట్టు కలాన్ని. గిలికెయ్ తోచిన దేదో. సంపెయ్ పత్రికకు.... ఇలాంటి ఆవేదనలో నే మంచి కవిత్వం పుట్టుకువస్తుంది గొప్ప గొప్ప కవులందరు నీకంటె దయనీయమయిన స్థితిమందే పైకి వచ్చారు. అసలు వారికి కవిత్వం మొట్టమొదట పుట్టుకొచ్చింది అలాంటి దశలోనే. తరవాత అలవాటు కొద్దీ ప్రాయడమే" అన్నాడు

"నేను వినడం, గొప్ప గొప్ప కవులందరికీ వీడో ప్రేమికి సంబంధించిన విషయాలలో ఆవేదన కలిగినప్పుడే, ఆ నిస్పృహా వేళాలలో అలా ప్రాపేయగలుగుతారని.... నువ్వేమో ఆకలిబాధలోను నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడే సమయంలోనూ కవిత్వం వస్తుందంటావేమిటి?.... అయినా ఇలాంటి సమయంలోనా నీకు బాతో వలాచికాలు" అన్నాడు మందరం చిరాకుగా.

"అంత చిరాకు పడితే ఎలాగురా మందరం.... అయినా ఇది నీతప్పే ముందిలే ఒక్క కోపం. జేబులో డబ్బులు గలగల మన నప్పుడు తుచిరాకులు పరాకులు ఎలాంటి వారికైనా తప్పవు.... ఇంతకీ కవిత్వం విషయంలో నీవు విన్న సంగతి నిజమే.... కవులు ఆరాధించే ఊర్వశి రంభ అలాంటి ఎంకి పాటలాంటి ఉన్నారే అలాంటి వారిని పొందాలనే కదా వారంతగా కవిత్వంలో అంత కావ్యత్రయ పడింది?.... నువ్వూ అలాగే లక్ష్మీదేవి కోసం పలవరిస్తూ ఆమె కటాక్ష వీక్షణాలకోసం నిరీక్షిస్తూ ఆనిరీక్షణలో నీ ఆవేదనను వెళ్ళబోసుకో. నీ ఈ లక్ష్మీదేవి ఒక బ్రహ్మాండమైన కావ్యాంతై కూర్చుంటుంది. ఈలోగా కీరి మూట కట్టుకోవద్దు .... అప్పైన ఆతల్లి చల్లగా చూసే నీ జేబులునిండి ఏ బాంక్ దాకానో వెళ్ళకలవి కూడా రావిచ్చు....ఆక్షీర్ డబ్బు మాట అలా ఉంచితే, ప్రస్తుతంలోని, నీ ఆవేదనకు ఒక విడుదలమార్గం దొరకుతుంది" అని సలహా ఇచ్చాడు సత్యం. మందరం నిజంగానే ఆలోచనలో పడ్డాడు.

—(రమాదేవి)

ఇండియాతో శాంతి, సఖ్యతలే ప్రధాన లక్ష్యమట

హిందూ, సిక్కు యాత్రికులకు అయూబ్ ఖాన్ సందేశం

రావల్పిండి ఏప్రిల్ 12 (పి. టి. ఐ.)

తాను అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇండియాతో సంబంధాలను మెరుగు పరచడానికే తాను అత్యశుద్ధితో కృషిచేసునట్టు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ హిందు సిక్కుయాత్రికులతో అన్నారు.

తాని దురదృష్ట వశాత్తు తన యత్నాలపట్ల భారత దేశంలో సముఖత వ్యక్తం కావడం లేదని ఆయన అన్నారు.

ఇండియా పాకిస్తాన్ దేశాలు శాంతి సమ్యత్వతలతో మెలగాలని అలా కాని పక్షంలో చిక్కులకు సమస్యలకు అంతు అంటూ ఉండదని ఆయన అన్నారు. గతవర్షాలను తలుచుకొంటూ జీవించినందువల్ల ఉభయులకు ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు.

వైశాఖ ఉత్సవం సందర్భంగా ఈ యాత్రికులు ఇక్కడికి వచ్చారు.

జమ్మికుంట మునిసిపాలిటీ గడువు పొడిగింపు

హైదరాబాద్ ఏప్రిల్ 12 (ఎ యస్ ఎస్.)

కరీంనగర్ జిలాలో జమ్మికుంట మునిసిపాలిటీ సభ్యుల పదవీకాలాన్ని 1963 మార్చి 26నుండి మూడు నెలల పాటు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తరువులు చేసారు.

నగర వీధులలో పశువుల స్వైరవిహారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు. ఏప్రిల్ 12.

యజమానులు నిర్లక్ష్యంగా రోడ్ల మీద వదిలివేసిన పశువులు జంటనగరాలలోని మార్గాలపై రాకపోకలకు పెద్ద అవరోధంగా పరిణమించాయి.

అనధికార అంచనాల ప్రకారం ఈ విధంగా రోడ్ల మీద తిరుగుతున్న పశువుల సంఖ్య కనీసం ఐదువందలైనా ఉంటుంది.

ఈ పశువులలో చాలా వాటికి యజమానులెవరో తెలియనందున దీనికి కారకులైన వారిని శిక్షించడానికి కార్పొరేషన్ అధికారులకు, పోలీసులకు సాధ్యకాకుండా ఉన్నది.

విచిత్రమైన మత సాంప్రదాయాల కారణంగా మత విశ్వాసంగల కొంత మంది పౌరులు ముఖ్యంగా ఆవులను కొని వాటిని స్వేచ్ఛగా వదలివేస్తున్నందున, ఈ పశువుల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది.

ఇటీవలె నగర పోలీసులు విచ్చలవిడిగా తిరుగుతూవున్న ఈ పశువులను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించి. ఒక వారంలో దాదాపు 100 పశువులను స్వాధీనంలోకితీసుకున్నారు.

కాని వాటి యజమానులు యితర సయార్థులు హృదయులు వెంటనే అరిగూవాలను చెల్లించి వాటిని విడిపిస్తున్నారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి నగర పోలీసులు కొత్త ఉత్తరువులను జారీచేసే విషయాన్ని గురించి పరిశీలిస్తున్నారు.

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధి

వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణకై వివిధ దేశాల కృషి

న్యూఢిల్లీ ఏప్రిల్ 12

ఆసియా దేశాలలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థమార్పుతెస్తూ వస్తూ ఉంది అయితే ఈ మార్పు నెమ్మది నెమ్మదిగా జరుగుతూంది. యునైటెడ్ నేషన్సుకు చెందిన ప్రత్యేక నివేదికల సంఘాలు ఏటేటా తయారుచేసే నివేదికలను బట్టి జరుగుతూన్న అభివృద్ధిని గురించి తెలుసుకోవచ్చు. కాని ఈ అభివృద్ధిగమనంమాత్రం మందకొడిగా ఉంటున్నదన్న సంగతి కూడా ఈ నివేదికల వల్ల బోధపడుతుంది. ఆయా దేశాల ప్రయత్నాలలో సంక్షిప్తంగా కారణం కాదు నిజానికి భారతదేశంవంటి కొన్ని దేశాలలో అభివృద్ధి పాదరకోసం నిరంతరం కృషి జరుగుతూనే ఉంది. అయినప్పటికీ ఈ దేశాలలో త్వరత్వరగా ఫలితాలు సాధించలేక పోతున్నాయనే అనే అందుకు కారణం వ్యవసాయం అక్కడ వ్యవసాయమనేది సామాజిక ఆర్థిక వ్యవస్థతోనూ, వ్యక్తిగతంగానూ మొత్తం సమాజపరంగానూ అనులలో ఉన్న అలవాట్లతోనూ, ఆచారాలతోను కొన్ని కొన్ని వర్గాల వ్యక్తిగత ప్రయోజనాలతోనూ ముడిపడి ఉంటున్నది.

వ్యవసాయానికి సంబంధించిన పనులను పరిష్కరించడం అంత సులభమయిన పని కాదు. అయితే ఈ పరిస్థితి కేవలం ఆసియా ఆఫ్రికా దేశాలకు మాత్రమే పరిమితమైనది కాదు. సోవియట్ యూనియన్‌లో వ్యవసాయ రంగంలో సాధించిన ఫలితాలు పరిణామాలు ఆశించిన మేరకు ఉండనే ఉన్నాయి చైనాలో వ్యవసాయోత్పత్తి గడిచిన మూడేళ్ళలోనూ అడుగుపెట్టాడుతు పడిపోతూ ఉంది. ఫలితంగా ఆర్థికాభివృద్ధి ప్రణాళికలలో పెద్ద పర్దకాట్టు చేయవలసిన అవసరం ఏర్పడింది. పరిశ్రమల విషయంలో ఘనంగా అభివృద్ధి సాధించాలనుకుని చేపట్టుకున్న పథకం విఫలం కావడంతో మళ్ళీ వ్యవసాయ రంగానికే ప్రాధాన్యత లభించింది.

ఆసియా ఆఫ్రికా దేశాలలో ప్రధాన సమస్య ఒకటి ఉంది. ముఖ్యమయిన పంటలకు ఆయా ఉత్పత్తిదారులకి నిలకడగా ఉండే సరసమయిన ధర లభించేట్లు చూడడం ఎలాగాలని ఆసియాలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థ యావత్తూ వ్యవసాయ ఫలసాయాలు ఏకకటి రెండిటిపైనో ఆధారపడి ఉంటుంది. ఇదిలాగా ప్రమాదకరం కూడాను, బర్మా తాను పండించే బియ్యంపైన ఆధారపడి ఉంటుంది థాలాండ్ కూడా అంతే. సిలోన్‌లో ప్రధానమయిన పరుకు రబ్బర్.

అనేక దేశాలు తాము పండించే పరుకుల్లో ఏవో కొన్నిటిని ఆధారం చేసుకొని వాటినిమాత్రం ఎగుమతి చేసుకుంటూ ఉంటాయి. మారిషస్ దీవులు చంచదారే ప్రధానంగా, సిలోన్ దేశం ఎగుమతుల ద్వారా గడించే సొమ్ములో దాదాపు సగం ఒక్క తేయాకు ద్వారానే లభిస్తుంది. భారత దేశం ఎగుమతులవల్ల వచ్చే డబ్బులో అయిదోవంతు తేయాకు మూలంగానే పాకిస్తాను ముఖ్యంగా ఎగుమతి చేసేది జనపనార. ఉగాండా కాఫీని ఘనాదేశం కోకోను. ప్రధానంగా ఎగుమతిచేస్తాయి అందుచేత ఆయా దేశాలకి అని పండించి ఎగుమతి చేసే ఈ పరుకులకి నిలకడ అయిన, న్యాయమైనధరలు గిట్టుబాటవడం చాలా ముఖ్యమన్నమాట. ఆయా దేశాలలో అనేక మంది ప్రజలు ఆయా పరుకులపై ఆధారపడి ఉంటూఉంటారు ఆయా దేశాల ఎగుమతుల ఆర్జనలో హెచ్చుభాగం ఈ పరుకుల ద్వారానే లభిస్తుంది.

వేర్వేరు ఆసియా దేశాలలో ఈ సమస్యను విభిన్నమార్గాలలో పరిష్కరిస్తున్నారు. అందరి ఆశయమూ మాత్రం ఒకటే వ్యవసాయదారులకి సరసమయిన కనీసపు ధర గిట్టుబాటయ్యేట్టు జాగ్రత్త వహించడం. సింహళంలో ప్రభుత్వం బియ్యం ధర విషయంలో సబ్సిడీ ఇస్తుంది. జపాన్, గోధుమ బార్లీ పంటలకి సబ్సిడీలిస్తుంది. భారత ప్రభుత్వం దేశంలో బియ్యం గోధుమ జనపనార ధరలు నిర్ణీత స్థాయికంటే పడిపోయే సూచనలున్నప్పుడు స్వయంగా పరుకులకొంటుంది. పండించడానికయ్యే ఖర్చులు మొత్తం మీదా వేర్వేరు పరుకుల ధరవరలు బట్టి ప్రభుత్వం దేశంలో నిల్లింగ చేస్తే ధరలు నిర్ణయమవుతాయి. పాకిస్తాన్‌లో పార్టీ కోవేప్పుడు చెల్లించే కనీసపు ధరను నిర్ణయిస్తూ ఉంటారు. జపాన్ ఇండోనేసియా, సింహళం, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ దేశాలలో ప

భద్రతామండలి తీర్మానాలను త్రోసిపుచ్చింది ఇండియా యేనట

కమ్యూనిస్టు చైనా ఇండియా వ్యతిరేక ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (ఇన్సా)

రాజ్యాంగ రంగంలో ప్రత్యేకించి ఆగ్నేయ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో ఇండియాను వ్యతిరేకించడానికి అవకాశమున్నట్టు చైనా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు లాహోర్ నుండి వచ్చిన సమాచారం ప్రకారం ఆఫ్రికా పరిశీలకులు లాహోర్ నుండి వచ్చిన రేడియో ట్రాన్సిమిటర్లను దుర్వినియోగపరిస్తారు.

కేవలం చైనా ప్రభుత్వ ప్రచార శాఖ అనిపించేట్టుగా మెలగే పత్రికా వార్తా సంస్థతో యిలాంటి ఒప్పందం కుదుర్చుకోవడం ప్రమాదకరమని లాహోర్ ఎలా భావించిందో అర్థం కావడం లేదు. 1957 లో పత్రికా వార్తా సంస్థ 20 వ వార్షికోత్సవం సందర్భంగా వెల్లువడ్డ ప్రకటన వల్ల ఈ సంస్థ నిజ స్వరూపం వెల్లడైనది. "చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక పర్యవేక్షణలో పనిచేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు దృక్పథాన్ని ఆధ్యాయాలతో తాము సమావేశం అని పత్రికా వార్తా సంస్థ అధికార ప్రతినిధి స్వయంగా తమ ప్రతినిధిని వర్ణించారు.

చైనా కమ్యూనిస్టు ప్రభుత్వ ప్రచారాన్ని నిర్వహించేనిమిత్తం పెక్కు విదేశాలలో పత్రికా వార్తా సంస్థ కార్యాలయాలను నెలకొల్పింది. ఆఫ్రికాకు కార్యాలయాలను ఇండియాకు మధ్య ప్రాచ్యానికు, ఆఫ్రికా దేశాలకు మధ్య ప్రత్యేక రేడియో తరంగాలను ఈ సంస్థ ప్రధాన కార్యక్రమం. లాటిన్ అమెరికా లోని అర్జెంటైనా చిలీ, కొలంబియా, ఉరుగ్వే, క్యూబా దేశాలలో కూడా కార్యాలయాలను నెలకొల్పి కొని పత్రికా వార్తా సంస్థ దుష్ప్రచారాన్ని జరుపుతూనే ఉన్నది.

ఆటోమేటిక్ పైలట్

మాస్కో ఏప్రిల్ 12

విమానం దానంతటదే వేలకు దిగడానికి ఒక కొత్తయంత్రపాధనం పరీక్షించబడింది 400 మీటర్ల ఎత్తున వున్నప్పుడు యీ సాధనాన్ని పని చేయించడం మొదలు పెడితే విమానం దానంతటదే విమానాశ్రయంలో క్షేమంగా దిగుతుంది. చివర 20 మీటర్ల ఎత్తునుండి విమానచోదకుడు విమానాన్ని అదుపులో పెడతాడు. ఈ సాధనంవల్ల విమానాలు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా వేలకు దిగగలవు.

చైనాతో సరిహద్దు ఒప్పందాన్ని సమర్థిస్తూ పాక్ ప్రతినిధి మహమద్ జఫుల్లాఖాన్ లేఖ

ఐక్యరాజ్య సమితి. ఏప్రిల్ 12 (రాయిటర్)

చైనాతో సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా కాశ్మీరుపై భద్రతామండలి చేసిన తీర్మానాల ప్రాతిపదికను పాకిస్తాన్ తారుమారు చేసినదనే ఇండియా ఆరోపణను ఖండించడమేకాక, చైనా దురాక్రమణ నుండి ఆత్మరక్షణకై లడఖ్‌లో సైనిక సన్నాహాలు చేయడంద్వారా భద్రతామండలి తీర్మానాలకు ఇండియానే విరుద్ధంగా వ్యవహరించిందని పాకిస్తాన్ ప్రత్యారోపించింది.

భద్రతామండలి అధ్యక్షునికి ప్రధాన నాలుగువేల పదజాలంకల లేఖలో పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ పై విధంగా ఆరోపించారు.

అపార్థం చేసుకోవడం వల్ల ఉద్రిక్త పరిస్థితి నెలకొనకుండా నివారించే నిమిత్తం నిర్ణయంలేని సరిహద్దును నిర్ణయించుకోవడమే ఇంత వరకూ జరిగినదని పాకిస్తాన్ వాదించినది.

భద్రతామండలి తీర్మానాలకు అనుగుణంగా, పరిస్థితిని అదుపులో పెట్టడానికి వలసిన చర్యలు చాలా ద్వారా పాకిస్తాన్ గైకొంటున్నదని శ్రీ జఫ్రుల్లాఖాన్ పేర్కొన్నారు.

భారత దౌత్యాధికారి శ్రీ భక్తమ్ శార్ లేఖకు సమాధానంగా శ్రీ జఫ్రుల్లాఖాన్ ఈ లేఖ వ్రాశారు.

భద్రతామండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న కొలంబో టాంగ్ ప్రతినిధికి ఆయన ఈ లేఖ వ్రాశారు.

కాశ్మీర్ వివాదంలో ఇండియా వైఖరి పరోక్షంగా తిరిగి పేర్కొనడం తోటి, చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకోవడంలో పాకిస్తాన్ ముఖ్యత సమర్థించడంతోటి ఈ లేఖలో అధిక భాగాన్ని ఆయన నింపివేశారు

పాకిస్తాన్, చైనా సరిహద్దుఒప్పందం భద్రతామండలికి ఇండియా ఫిర్యాదు చేయడం ఘర్షణ-వ్యవధిని గమనించి విజ్ఞప్తిని అతిక్రమించడమేనని కూడా ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్‌లోని భారత భూభాగాన్ని పరామర్శించుటం పాకిస్తాన్ చైనా గత వెల రెండవ తేదీన కుదుర్చుకొన్న సరిహద్దు ఒప్పందం అన్యాయమైనదని ఇండియా ఆరోపణ సరియినది కాదని ఈ లేఖలో పేర్కొన్నారు.

కాశ్మీర్ భారత భూభాగం కాదని తరువాత చైనా-పాకిస్తాన్ దేశాలు రెండూ పంచుకొనాయే సిద్ధమైన సరిహద్దును నిర్ణయించాయే కాని ఆ భూభాగాన్ని పంచుకోలేదని కాబట్టి ఇండియా ఆరోపించడం తప్పని శ్రీ జఫ్రుల్లాఖాన్ తమ లేఖలో పేర్కొన్నారు.

పత్రికలకు ఇండియా లేఖను అందజేసినట్టుగానే తమ లేఖను కూడా అందజేయాలని శ్రీ జఫ్రుల్లాఖాన్ కోరారు.

మాస్కో కర్మాగారంలో సోవియట్ భారత స్నేహ సమావేశం

మాస్కో, ఏప్రిల్ 12

సోవియట్ భారత సాంస్కృతిక సంఘంలో సమిష్టి సభ్యత్వంగల స్థానిక పెర్పీమెలోక్ లోహ కర్మాగారానికి చెందిన సాంస్కృతిక భవనంలో ఒక సోవియట్ భారత మైత్రీ సమావేశం జరిగింది భారత రాయబార కార్యాలయోద్యోగులు. మాస్కోలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులుకూడా యీ సమావేశానికి వచ్చారు.

ఇటీవల భారతదేశాన్ని సందర్శించిన సోవియట్ పౌరులు, సోవియట్ భారత ప్రజలమధ్యగల స్నేహ సంబంధాలగురించి, భారతదేశంలో తమకు లభించిన సుస్వాగతం గురించి మాట్లాడారు.

భారతదేశపు కార్మికుల రాయబారి శ్రీ జయపాల్ యీ సమావేశంలో ప్రసంగిస్తూ యిలా అన్నారు నేను మీ కర్మాగారాన్ని చూసినప్పుడు నాకు బిలాయ్ జ్ఞాపక మొచ్చింది ఇది సహకారానికి ఉత్తమ దృష్టాంతం సోవియట్ దేశం మాకే కాకుండా అనేక ఇతర స్వతంత్ర దేశాలకుకూడా డోడ్డుతున్న విషయంలో విదితమే. ఇది నిజంగా శాంతి విధానం.

డామోదర్ లోయ కార్పొరేషన్ చైర్మన్ పదవి

శ్రీ యం ఆర్. నబ్‌దేవ్ నియామకం

న్యూఢిల్లీ. ఏప్రిల్ 23

కేంద్ర ఇంధన మరియు విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ యం ఆర్ నబ్‌దేవ్ దామోదర్ లోయ కార్పొరేషన్ పార్ట్‌టైమ్ చైర్మన్‌గా నియమింపబడ్డారు.

స్వర్ణకారులకు మహారాష్ట్ర ప్రభుత్వ సహాయం

బాగపూర్ ఏప్రిల్ 12 (పి. టి. ఐ)

బంగారం కంట్రోల్ నియమాలతో జీవనోపాధి కోల్పోయిన స్వర్ణకారులకు ఆర్థిక సహాయం చేయటానికి మహారాష్ట్ర ప్రభుత్వం నాగపూర్, అకోలా జిల్లాలకు 30000 రూపాయల చొప్పున, మంజూరు చేసింది.

విదర్భ ప్రాంతానికి చెందిన మరి అరు జిల్లాలకు కూడా ఈ విదర్భలో ఒకొక్కదానికి 30 000 రూపాయలు లభిస్తాయి. ఆయా మొత్తాలు ఆయా జిల్లా పరిషత్తులకు, పంచాయితీలకు గాను ఇవ్వబడతాయి

ప్రభుత్వం విదర్భ ప్రాంతంలో బంగారం కంట్రోల్ ఉత్తర్వులకు ఫలితంగా బాధపడుతున్న స్వర్ణకారుల లెక్కలను తయారు చేస్తున్నది.

మార్చి 31 లోగా దరఖాస్తు చారుల జాబితా మొత్తాలు పంపిణీలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం, ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది.

డిసెంబర్ 19 నాటికి గోవాకు అసెంబ్లీ మంత్రివర్గం ఏర్పాటు

పాంజిమ్, ఏప్రిల్ 12 (పి టి ఐ)

గోవాలో ఎన్నికలు చేయదలచిన లెజిస్లేటివ్ అసెంబ్లీ మంత్రివర్గ మండలికి డిసెంబర్ 19వ తేదీనాడు అంటే గోవా విమోచన ద్వితీయ వార్షికోత్సవంనాడు కాని లేదా 1964 జనవరి 26వ తేదీనాడు కాని ప్రారంభోత్సవం జరగవచ్చునని గోవా, డామన్ డయ్యూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ ప్రకటించారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐసిసి. సమావేశంలో గోవా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ కాకోడ్కర్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో ఉన్నప్పుడు తమ ప్రతినిధివర్గం హోమ్‌మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని పర్వదలోయే గోవా అసెంబ్లీలో సభ్యుల సంఖ్యను మొదట సూచించిన విధంగా 30 మేరకు కాక 40 మేరకు పెంచాలని సూచించామన్నారు.

సూర్యాపేటలో యువజన కాంగ్రెస్ సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

సూర్యాపేట ఏప్రిల్ 12

శ్రీ వెలిమినేటి రామారావు అధ్యక్షతన యువజన కాంగ్రెస్, రాజకీయ బాధితుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

యువకులు ఉత్సాహంచూపి యువజన కాంగ్రెస్‌ను పటిష్టం చేయాలని నల్గొండ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జి.యస్. రెడ్డి ఉద్బోధించారు.

రాజకీయ బాధితులకు భూములు కేటాయించాలని కోరు తూ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చకిలం తిరుమలరావు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ రాజేశ్వరరావు ప్రసంగించారు.

ఈ సందర్భంలో రెవెన్యూ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ భూములు లభ్యమయే పక్షానికి తరలి వెళ్ళే పక్షంలో రాజకీయ బాధితులకు భూములు కేటాయించడానికి ఎట్టి అభ్యంతరంలేదని అన్నారు.

కాసేపు పశ్చాత్తు శ్రీ అనిరెడ్డి రంగారెడ్డికూడా ప్రసంగించారు.

యువజన కాంగ్రెస్ కార్యదర్శి పాండురంగరావు సందర్భ సమర్పణ చేసారు

జకార్తాకు లీ-షావ్-చీ, మార్షల్ చెన్-ఇ ఆగమనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 12

చైనా అధినేత లీషావ్-చీ విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ ఇ, నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు వీరు రోజుల పాటు ఇండోనేషియాలో పర్యటిస్తారు.

వరంగల్ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం

1963-64 బడ్జెట్ అంచనాల ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్ ఏప్రిల్ 12

శ్రీ ఆర్. మృత్యుంజయుల గం అధ్యక్షతన జరిగిన వరంగల్ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో 1963 64 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.

బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం మార్కెట్ ఆదాయం రు 1 41 250లు వ్యయం రు 83 101లు.

మార్కెట్ ఆవరణంలో పెడలెన్ సిమెంటు రోడ్డు నిర్మాణానికి 15 వేల రూపాయలను కేటాయించారు.

వి. డబ్ల్యూ-డి శాఖపై ఆధారపడకుండా నిర్మాణపు పనులను పశాలంలో పూర్తి పయత్నానికై మార్కెటింగ్ డైరక్టరు కార్యాలయంవద్ద ఒక ఇంజనీరింగ్ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

పోప్ శాంతి సందేశం పట్ల ఉథాంట్ హర్షం

న్యూయార్క్ ఏప్రిల్ 12 (రాయిటర్)

విశ్వశాంతి స్థాపనకు కృషిచేయవలసిన సందేశం పట్ల ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ హర్షాన్ని ప్రకటించారు.

వరంగల్ లో హోమ్‌గార్డుల దళానికి ప్రారంభోత్సవం

విప్లవ వామపక్షాలకు పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో వరంగల్ పట్టణ హోమ్‌గార్డుల దళానికి జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం జరిపారు. దేశరక్షణకు హోమ్‌గార్డు దళాల నిర్మాణం అత్యంత అవసరమని శ్రీ వి. శ్రీనివాసాచారి అన్నారు.

భారత దేశానికి సోవియట్ గనియంత్రాలు

న్యూఢిల్లీ. ఏప్రిల్ 12.

మధ్యప్రదేశ్‌లోని మనిక్ పూర్ ప్రాంతంలో కొత్త ఓపెన్ కాస్ట్ బొగ్గు గనికై సోవియట్ యంత్ర సామగ్రి సరఫరాకు ఇవాళ యిక్కడ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందానికి అనుసరించి సోవియట్ దేశం భారతదేశానికి 75 లక్షల రూపాయల విలువగల యంత్ర సామగ్రిని సరఫరా చేస్తుంది! పాంకేతిక పర్యవేక్షణకై నిపుణులను పంపుతుంది.

ఈ కొత్త బొగ్గుగని పాలకు 10 లక్షల టన్నుల బొగ్గు వుత్పత్తిచేసే సోవియట్ సహాయంతో నిర్మించబడుతున్న కోల్కాతెల్లో విద్యుత్ కేంద్రానికి, తదితర పరిశ్రమలకూ సరఫరా చేస్తుంది. ఈ గనిలోని పనులన్నీ పూర్తిగా యాంత్రికం చేయబడతాయి.

మ్యూనిచ్ నగరంనుండి రజాకోవిక్ గెంటివేతకు ఉత్తర్వు

మ్యూనిచ్, ఏప్రిల్ 12 (ఎ. పి.)

యూదు ప్రజల హత్యాకాండలో "ఆడాల్ఫ్ ఐక్‌మనకు కుడిభుజంగా" పేరుతెచ్చుకున్న ఎరిక్ రజాకోవిచ్ మ్యూనిచ్ నగరానికి వచ్చి వెంటనే అంతర్ధానమైనాడు అయితే రేపాయని ఆస్ట్రియా అధికారులను తనకుకూడా లోంగిపోగలరని రజాకోవిచ్ వ్యాయవాది ప్రకటించారు.

స్విట్జర్లాండ్‌నుండి బహిష్కృతుడు కావడంతో రజాకోవిచ్ మ్యూనిచ్‌కి విమానంలో వచ్చాడు అయిన ఇక్కడికి చేరినవెంటనే నగరం నలుమూలలా పోలీసుల వేట ప్రారంభమైనది

పశ్చిమ జర్మనీలో అనా ఫనియ వ్యక్తుల జాబితాలో రజాకోవిచ్ పేరు కూడా ఉన్నది.

వెంటనే నిర్బంధించి అయనను స్వదేశమైన ఆస్ట్రియాలోకి గెంటివేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

యూదు ప్రజలపై ఐక్‌మనుష్యదండం జరిపిన దారుణ కృత్యాలలో రజాకోవిచ్‌కుగల సంబంధం గురించి ఆస్ట్రియా వ్యాయశాఖ దర్యాప్తు ప్రారంభించింది

"లావోస్ కల్లోల పరిస్థితికి పరిష్కారమార్గం కనుగొనాలి"

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 12 (పి టి ఐ)

లావోస్ శాంతస్థాపనకు పాటుపడుతున్నట్టు యిచ్చిన 14 రాజ్యాలు ఆదేశంలో ప్రస్తుతం నెలకొన్న అరాజక పరిస్థితులను చక్కదిద్దే పరిష్కార మార్గాలను కనుగొనేందుకు సమావేశమవాల్సిన సమయం యిదేనని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ నిన్న ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

లావోస్‌లో తిరిగి సంక్షోభ పరిస్థితులు నెలకొనకుండా నివారించేందుకు సమితి ఏమైనా పూనుకోగలదా అని ప్రశ్నించగా సమితి సత్యత్నం లేని రెండు దేశాలు కమ్యూనిస్టు చైనా వియట్ నామ్) తొగోలింగాలావోస్ పరిపాలనకు కొనసాగుతున్నందున లావోస్ సమస్య పరిష్కారానికి మార్గాన్ని కనిపెట్టడంలో సమితి ఏ విధంగా దోహదకారి కాగలదో తాము చెప్పలేమని అన్నారు.

లావోస్‌లోని పోటీదారి వర్గాలకు రహస్యంగానూ, బహిరంగంగానూ కేంద్రపడ్డ సైనిక సహాయం అరగడమే ప్రస్తుత అక్కడి పరిస్థితి కారణమని అన్నారు.

లావోస్ సుస్థిరానికి 14 రాజ్యాలు అంగీకరిస్తూ హామీ యిచ్చినవని విరుదరు కలిసి ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని కనిపెట్టవలసిన సమయం ఆసన్నమైనదని తాము భావిస్తున్నామ

యంత్రం సగటు ఉత్పత్తిని పెంచాలి

వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి. టి. ఐ)

పంట కాలువలు లేనందు వల్ల వృథాగా పోతున్న నీటి వనరులను పూర్తిగా వినియోగించి గ్రామీణీకరణం ఉత్పత్తి పరిమాణాన్ని హెచ్చించాలని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ప్రబోధించారు.

వ్యవసాయోత్పత్తి సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డులో జరిగిన చర్చను ముగిస్తూ ప్రధాని పై విధంగా ఉద్బోధించారు.

దాదాపు 60 అడుగుల లోతుగల భూమిని పొగుండి కిందికి తీసుకువచ్చి దానికి పరిపడగల నీటివనరులు వినియోగంలోకి తీసుకు రాబడకుండా ఉన్నాయని ప్రధాని అన్నారు.

గ్రామస్థులు కాలువలు త్రవ్వడానికి పూనుకుంటే ఈ నీటి వనరులను ఉపయోగ పరచు కొనవచ్చు పని అయ అన్నారు

కొన్ని ప్రాంతాలలో పాడిగల బడిన వ్యవసాయోత్పత్తి అభివృద్ధి గురించి తెలుపుతూ అనేక చోట్ల ఉత్పత్తి కాలు గురెటు అధి మెనవని దేశ మంతటా మాటికి మాడ పాళు ఉత్పత్తిని పెంచడానికి కృషి సాగించాలని ప్రధాని అన్నారు

ఎరువు కోసం ఎండుటాకులను ఉపయోగించాలని, వాటిని కాల్చి వేస్తున్నారని అయన అన్నారు.

కొన్ని చోట్ల ఎండుటాకుల పాడి తయారు చేసి ఆ పాడిలో ఒక కాయకల్ప నిక ఎరువు కలిపి ఎరువుగా వాడుకున్నందుకు అయన తమ హర్షాన్ని ప్రకటించారు. ఇట్టి ప్రయత్నాలు వ్యవసాయోత్పత్తిని పెంచడానికి తోడ్పడగలవని ప్రధాని అన్నారు.

కార్మికుల ఆరోగ్య భీమా పథకంక్రింద ఆసుపత్రుల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు, తిరుపూర్ – కాగజ్‌నగర్ లోను, మైసూర్ రాష్ట్రంలో ఆర్సికెరె, దండేలిపట్టణ, కలబురగీలలో అమ్యుజర్ లోను కార్మికుల ఆరోగ్య భీమా పథకం క్రింద ఆసుపత్రులను యేర్పాటు చేయాలని అనుకుంటున్నారు వీటిని గురించిన పథకాలను అచరణలను తయారు చేయటం పూర్తయింది.

బొంబాయి, ముద్రాసు, బెంగుళూరు కాన్పూర్ నగరాలలో ఈ పథకం క్రింద ఆసుపత్రులు కాలుగు ఆసుపత్రులు ఏర్పాటయ్యాయి

ఇదేగాక ఇండోర్ లోను బొంబాయిలో బోరీలోను బరిస్పా రాష్ట్రంలో కౌద్వార్ లోను, కలకత్తాలో కుమార్ హాటీ కాలీలోను ఆసుపత్రులు నిర్మించబడుతున్నాయి

ఆంధ్రప్రదేశ్ లో విశాఖపట్టణం వద్ద ఒక మత్స్యశ్రమ, వరంగల్ విజయవాడ ఆదోనిలో ఒక్కొక్క దానిలో ఒక్కొక్కటి కొన్ను కుటీర ఆసుపత్రులను నిర్మించాలనుగూడా నిశ్చయించారు వెంజారంలో పరిదాబాద్ లోను జగధ్రీ వద్ద యామ్నానగర్ లోను ఆసుపత్రుల నిర్మాణానికి గూడా కార్మికుల ఆరోగ్య భీమా పథకం కార్పొరేషన్ సమ్మతించింది.

కార్మికుల ఆరోగ్య భీమా పథకం క్రింద భీమా చేసుకున్న వ్యక్తులకు చికిత్స చేయటానికి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాదు వరంగల్ విశాఖపట్టణం గుంటూరు కాకినాడ కర్నూల్ తిరుపతిలోను గోవా బొంబాయిలోను మైసూరు నగరంలోను అదనంగా రోజులా గా కుండా కొన్ని గంటల కాలంపాటు పనిచేసే ప్రత్యేకనిపుణులు 28 మందిని నియమించారు.

1962 డిశంబరు 31 తేదీ ఈ కార్మికుల ఆరోగ్య భీమా పథకం క్రింద కార్మికులకు 402 ఆసుపత్రులలో వైద్య సహాయం సమకూర్చబడుతున్నది వీటిలో 312 రోజంతా పనిచేసే ఆసుపత్రులు 3 పంచార ఆసుపత్రులు 27 రోజులో కొన్ని గంటల పాటు పనిచేసే ఆసుపత్రులు వున్నాయి.

1962 డిశంబరు 31 వాటికి 1875 లక్షల మంది కార్మికులకు ఈ పథకం అనవర్తిస్తున్నది

హోసలు దినోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 12

(శ్రీ) పొట్టి శ్రీరాములు స్వారక వెంకటపాలెం బాలుర వసతి గృహ వార్షికోత్సవం నిన్న జరిగింది

వసతి గృహ కార్యదర్శి (శ్రీ) తనికెళ్ల సూర్యారావు తమ వసతిగృహంలో వసతి గృహ అభివృద్ధికి తన అనుభవాలను వివరిస్తూ పాల్గొనబాటుకు విచారం ప్రకటించారు ఈ వసతి గృహానికి విరాళాలు తక్కువగా వచ్చాయని అయన పట్టుకి విరాళాలు అభివృద్ధి కార్యక్రమం వివరించారు. కనుక ప్రభుత్వం యీ గౌరవమాన వసతి గృహానికి విరాళాలు ఇచ్చి దీని అభివృద్ధికి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు

హోసలు కమిటీ సభ్యులు పనగిరి నరసయ్య అల్పాహారవిందు ఫోటో తీశారు.

వాషింగ్‌టన్‌కు డీన్‌రస్క్ ఆగమనం

పారిస్ సమావేశాలపై వ్యాఖ్యానించడానికి నిరాకరణ

వాషింగ్‌టన్, ఏప్రిల్ 12 (ఏ పి)

అమెరికా విదేశాంగ మంత్రి (శ్రీ) డీన్ రస్క్ పారిస్ లో జరిగిన నాటో సీటో కూటమి రాజ్యాల సమావేశాలకు హాజరై నిన్న వాషింగ్‌టన్‌కు తిరిగి వచ్చారు.

ఈ సమావేశాలపై ఎట్టి వ్యాఖ్యానం చేయడానికి అయనవిముఖత వ్యక్తం చేశారు.

పారిస్ సమావేశాల ఫలితాలను గురించి వివరించేందుకై తాము త్వరలోనే అధ్యక్షుడు (శ్రీ) కెన్నెడీనికలుసుకోగలమని అయన ఏ విధంగా ఇది జరిగేది తాము ఇప్పుడప్పుడే చెప్పలేమని అన్నారు.

(శ్రీ) రస్క్ వాషింగ్‌టన్‌కు తిరిగి వచ్చే పూర్వమే (శ్రీ) కెన్నెడీ తూర్పు వాటికన్, ఫ్రాన్స్‌లోని "పామ్‌బీచ్"కి బయలుదేరి వెళ్లారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 12

(ఆంధ్రభూమి విలేఖరి)

కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రముపారి ఆధ్వర్యమున కోరుకొండ గ్రామంలో వైద్యాధికారి డా॥ పి. సీతారామయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది.

కోరుకొండ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (శ్రీ) డి. బసవరాజు ప్రపంచ ఆరోగ్యసంస్థ కార్యక్రమాలను వివరించి, విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం మరియు పరిసరాలను వివరించారు. సమితి విద్యాధికారి (శ్రీ) బి. జగన్నాథరావుగారు ప్రాథమిక ఆరోగ్యముగూర్చి వివరించారు. పలువురు ఉపాధ్యాయులు పుస్తకాలను పిదప పిల్లలకు మిఠాయి పంచబడినది.

సభకుముందు సుమారు 300 మంది విద్యార్థులు, పుర ప్రముఖులతో పూరేగింపు ప్రకాశ ప్రతిష్ఠానవి జరిగాయి.

(శ్రీ) ఎస్. జాన్ వందనసమర్పణ జేశారు.

పాకిస్తాన్ అసెంబ్లీలో గలభా

ఢాకా, ఏప్రిల్ 12 పి టి ఐ

ఫిలిమ్ సెన్సార్ షిప్ బిల్లుపై పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో నిన్న అర్ధరాత్రి వరకు సాగిన తర్జనలో ప్రతిపక్ష సభ్యులలో ఒకరైన (శ్రీ) చౌదరిఫజాల్ ఇలాహి డిప్యూటీ స్పీకర్ ను తిట్టగించి సభ మండి బహిష్కరించబడటంతో ప్రారంభమైన గలభావల్ల వాయిదా వేయవలసి వచ్చినది

డిప్యూటీ స్పీకర్ ఆదేశాన్ని ఉల్లంఘించి ఆ సభ్యుడు అక్షేపణీయమైన వ్యాఖ్యలు చేసిన కారణంగా ఈ గలభా చెలరేగినది

సభ్యులు అనేక పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవదీశారు కాని ఆ గలభాలో ఏమీ వినబడలేదు. బిలు పథమ పఠనాన్ని వోటింగ్‌కు పెట్టవచ్చునా అని అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ పథమ ప్రశ్నించినప్పుడు ఈ గలభా పరాకాష్ఠకు చేరుకున్నది

అప్పుడు ప్రతిపక్ష సభ్యుడు లేచి బిలు బడ్జెట్ తో మళ్ళీ తగలభా ప్రారంభమైనది అప్పుడు స్పీకర్ వచ్చి అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు. ఉభయ సభల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత సభ వాయిదా పడినది

ఆసియా భద్రత దృష్ట్యా ఇండియాకు సైనికసహాయ సమస్యపై పరిశీలన

అమెరికా పార్లమెంట్ విదేశ వ్యవహారాల కమిటీలో మక్‌నామరా వివరణ

వాషింగ్‌టన్ ఏప్రిల్ 12 (రాయిటర్)

ఇండియాకు సైనిక సహాయ సమస్యను ఆసియా ఉపఖండ మంతటి భద్రతా దృష్ట్యా పరిశీలిస్తున్నట్టు అమెరికా రక్షణశాఖ కార్యదర్శి రాబర్ట్ మక్‌నామరా నిన్న గత సోమవారంనాడు పార్లమెంటరీ కమిటీలో చెప్పారు.

విదేశ వ్యవహారాల పార్లమెంటరీ కమిటీలో సాక్ష్యమిస్తూ శ్రీ మక్‌నామరా ఇలా అన్నారు. ఇండియాకు భవిష్యత్తులో చేయదగ సహాయాన్ని గురించి రక్షణ శాఖ ఇతర శాఖలు ఇప్పుడు పరిశీలన జరుపుతున్నాయి.

"ఆసియా ఉప ఖండమంతటా భద్రత దృష్ట్యా ఇండియా సైనిక అవసరాలను అదనపు సహాయాన్ని సంపాదించుకోగల శక్తిని రక్షణ శాఖలో మదింపు చేస్తున్నారు.

"ప్రెసిడెంట్‌కు మాతుది సిఫారుసులు సమర్పించేటప్పుడు ఇండియా తనకు తాను ఎంత సహాయం చేసుకోగలుగుతుంది భారత పాకిస్తాన్ వైరాలను పరిష్కరించుటలోనడం ద్వారా ఉపఖండం బలహీనతను ఎంత వరకు తొలగించగలుగుతుంది అనే విషయాలతో సహా రాజకీయ ఆర్థిక అంశాలన్నిటిని పరిశీలించగలం".

రాజమండ్రి స్టోన్ వేర్ పైప్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 12

స్థానిక స్టోన్ వేర్ పైప్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ వార్షిక సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది ఈ సమావేశానికి (శ్రీ) కె. రామారావు అధ్యక్షత వహించారు.

కార్మికులందరూ సంఘటితంగానిలబడి తమసమస్యలుపరిష్కరించుకోవాలని అంకోత్పత్తి పెంచవలె కష్టించి పనిచేయాలని (శ్రీ) కె. రామారావు ఉద్బోధించారు.

ధరవేళ్ళకాంగ్రెస్ కార్మికులు రాజమండ్రిలో నేషనల్ పైప్ ఫ్యాక్టరీ కార్మికులకు చికిత్స సౌకర్యాలు కల్పించాలని భీమా సంస్థ ప్రాంతీయ డైరెక్టరుకు విజ్ఞప్తి చేసారు ఈ సమావేశంలో తీర్మానించారు

తమ ఫ్యాక్టరీ కార్మికులకు వివిధ యోగ దారుల సహకార సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం చేసారు (శ్రీ)యుతులు జార్జి జి చినముత్యం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

(శ్రీ) కె రామారావు అధ్యక్షతన నూతన కార్యవర్గం ఏర్పాటయింది.

జార్జిఫెర్నాండిజ్‌పై ఆరోపణలో నిజానిజాలు

బహిరంగ విచారణ జరిపించాలని కార్మిక సంఘాల విజ్ఞప్తి

బొంబాయి ఏప్రిల్ 12 (పి టి ఐ.)

జార్జి ఫెర్నాండిజ్ మరొక సోషలిస్టు కార్మిక నాయకుడు దేశద్రోహ చర్యలకు పాల్పడ్డారని మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణపట్ల బహిరంగ విచారణ జరిపించాలని బొంబాయి ఎలక్ట్రిక్ సప్లై ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ యూనియన్ కోరింది.

రెండురోజుల క్రితం (శ్రీ) మధుదండావతే పత్రికాగోష్ఠిలో పాల్గొంటూ చేసిన విజ్ఞప్తిని అనుసరిస్తూ కార్మికులు జాతీయ రక్షణనిధికి విరాళాలు సమర్పించడం మానుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేసింది.

జాతీయ రక్షణనిధికి సుమారు 30 వేల రూపాయలు విరాళాలు పోగుచేసిన (శ్రీ) ఫెర్నాండిజ్ పెద్ద దేశద్రోహి వేరని ఆరోపించడం ఘోరమని యూనియన్ తీర్మానం పేర్కొన్నది.

అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటి నుండి (శ్రీ) ఫెర్నాండిజ్ తమ యూనియన్ సమస్యలన్నిటిని సామరస్యంగా పరిష్కరించు కొన్నప్పటికి అయనపై ఇట్టివేరం ఆరోపించడం దుర్యుద్ధితో చేసినదే ననికూడా తీర్మానం పేర్కొన్నది.

ఇంజనీరింగ్‌లో ప్రీప్రొఫెషనల్ తరగతి రద్దుకుమైసూరునిర్ణయం

బెంగుళూరు, ఏప్రిల్ 12 యు ఎన్ ఐ.

వచ్చే జూన్ నెలనుండి ఇంజనీరింగులో వైద్యకళాశాలలలో ప్రీప్రొఫెషనల్ తరగతులను రద్దుచేయాలని కర్ణాటక యూనివర్శిటీ నిర్ణయించింది

విశ్వవిద్యాలయ విరాళాల సంఘం వైస్‌ఛాన్సెలర్ సమావేశం చేసిన సిఫార్సులకు అనుగుణ్యంగానే ఈ నిర్ణయం జరిగినదని కర్ణాటక యూనివర్శిటి వైస్‌ఛాన్సెలర్ తమకు తెలిపినట్టు మైసూరు కౌన్సిల్ లో విద్యామంత్రి అన్నారు

లావోస్ ఘర్షణలు

వియెంటియన్, ఏప్రిల్ 12

లావోస్ మధ్య ప్రాంతంలోని స్పెమెంగ్ ఖులాంగ్‌కు 5 కిలో మీటర్ల దూరంలో జరిగిన పక్ష పెనలకు, తిరుగుబాటు సేనలకు మధ్య పోరు ఇంకా కొనసాగుతునే ఉన్నదని అధికారవర్గాలవారు నేడు ఇక్కడ తెలియ చేశారు.

దేశంలో బాలసేవికల శిక్షణకై 8 కేంద్రాలకు మంజూరు

న్యూఢిల్లీ ఏప్రిల్ 11

బాలసేవికల శిక్షణ నిమిత్తం భారత ప్రభుత్వం ఎనిమిది కేంద్రాలను మంజూరు చేసింది. ఈ ఎనిమిదిటిలో ఇప్పటికి ఆరు కేంద్రాలను ప్రారంభించడం కూడా జరిగింది అదనపు కేంద్రాలు మంజూరు చేయ్యాలని ప్రభుత్వం ఉద్దేశించడం లేదు. 1963-64వ సంవత్సరంలో ఈ పథకం పూర్తి అయ్యేటాటికి ఈ కేంద్రాలలో మొత్తం మనూరు 40 మంది బాలసేవికలు శిక్షణ పొందుతారు వీరు ఎంతమంది అవసరమో ఆ అంచనాకు సరిగ్గా ఎంత మంది తక్కువవుతారో ఇప్పుడే చెప్పడానికి వీలుండదు

మిగతా రాష్ట్రాలలో ఈ కేంద్రాలు ప్రారంభించడానికి కాలపరిమితేమీ నిర్ణయించలేదు. ఈ విషయం ఆయా ప్రాంతాలలో శిక్షణపొందిన బాలసేవికల అవసరాలపై ఆధారపడి ఉంటుంది

ఈ విషయాలు లోక్‌సభలో (శ్రీ) విశ్వేశ్వర్ ప్రసాద్ నిన్న అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి తెలియచేసారు.

పశ్చిమ ఇరియన్‌లో సమితి పరిపాలన

సాఫీగా సాగుతున్నదని (శ్రీ) ఉథాంట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 12 (ఏ. పి)

పశ్చిమ ఇరియన్‌లో సమితి పరిపాలన సాఫీగా, ప్రశాంతంగా కొనసాగుతున్నదని సమితి సెక్రటరీ జనరల్ (శ్రీ) ఉథాంట్ నిన్న ఇక్కడ అన్నారు.

సమితి శాంతియుత పరిపాలనాధికారి (శ్రీ) జలాల్ అబేద్ ఉపరాజ్ మే నెల 1వ తేదీన న్యూగినీని సమితి ప్రధాన కార్యదర్శికి ప్రధాన పదవీదుడు (శ్రీ) పి. వి నరసింహం సమక్షంలో ఇండోనేషియాకు అప్పగిస్తారని అయన అన్నారు

ఆ ప్రాంతంలో సమితి నిర్వహించిన కర్యలు సమందరికి గర్వకారణమైన విషయ మని భావిస్తున్నమని అన్నారు

ఆకాశవాణి

ఆదివారం 14-4-1963

హైదరాబాద్- ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 మం వార్తలు కార్యక్రమ వివరణ 6.45 భక్తి రంజని (విజయవాడ నుండి కిలే) 7-00 మూకీ ముఖాముఖి 7-00 తెలుగులో వార్తలు 7-15 భక్తిగీతాలాపం 7-20 సంగీత శిక్షణ 7-40 అమరవాణి 7-45 దొంధూలాస్త్రి కుప్పూర్ కరీ : భయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ఉర్దూలో వార్తలు 8-45 సుగం సంగీత్ 10-00 దొంధూలాస్త్రి కుప్పూర్ కరీ : భయాల్ 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మాదవ, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (8555 కిలోసైకిళ్లు)

ఉ: 3-30 హైదరాబాద్ ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8-00 హైదరాబాదు వరకు 8-30 మౌలాలీ పద్మనాభరావు వి. వి. కవళదుర : వయోలిన్ ఎ వెంకటేశ్వరరావు : మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ: 12-30 హైదరాబాదు ఎ వరకు 3-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాదు ఎ వరకు 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 3-00 హైదరాబాద్ ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మన కర్తవ్యము బంగారం వినోదం ప్రసంగము 7-45 వాద్యగోష్ఠి 8-00 హైదరాబాదు ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు 10-00 సంగీతాన్యుకరం 10-30 హైదరాబాద్ ఎ వరకు 10-35 వాతావరణ మాదవ, ప్రసార సమాప్తి.

విజయవాడ

337.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తి రంజని 6-55 మూకీ ముఖాముఖి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి కిలే) 7-45 త్యాగరాజ కృతిపంచకం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తి గీతాలు 8-30 పాలపిల్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 అల్లంకోటేశ్వరరావు : గోటువాద్యం 1-00 రంగస్థల స్త్రీల కార్యక్రమము (హైదరాబాదు నుండి కిలే 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మాదవ 3-00 ప్రసార సమాప్తి.

8-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాద్ నుండి కిలే) 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 సాంకేతిక పత్రికటనలు 6-05 హిందీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మన కర్తవ్యము 8-40 ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 లలిత సంగీతం 10-00 అల్లంకోటేశ్వరరావు : గోటువాద్యం 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మాదవ ప్రసార సమాప్తి.

అరబ్ రిపబ్లిక్ సమాఖ్య అధికారాలపై చర్చలు ప్రారంభం

కైరో, ఏప్రిల్ 12 (ఎ.పి.)

తటస్థ పరియా, ఇరాక్ సమాఖ్య ప్రభుత్వాధికారాలు ఏ విధంగా ఉండాలన్న ప్రధాన సమస్యపై మూడు దేశాల ప్రతినిధులమధ్య నిన్న చర్చలు ప్రారంభమైనవి.

అరబ్ రిపబ్లిక్ ప్రధాని (శ్రీ) అబ్దుల్ నాసర్ విలేకరులతో మాట్లాడుతూ, సమాఖ్య కార్యనిర్వాహక శాఖ సభలకు సంబంధించిన అంశంపై సంభాషణలు జరుగుతున్నవని అన్నారు.

అయితే చర్చలకు సంబంధించిన వివరాలను గురించి అయన ఎట్టి మాటలాడలేయలేదు.

బ్రిటిష్ గయానాలో క్షుద్బాధానివారణకు అధిక ప్రాధాన్యత

రేడియోజనీవా, ఏప్రిల్ 12 (ఏ.టి.ఐ.)

రాజకీయ స్వాతంత్ర్య స్వీకరణకు బ్రిటిష్ గయానా ప్రజలు సిద్ధంకాలేనని ఒక విలేకరితో పరిధాని చెడ్డిజగన్ అన్నట్టు ఇక్కడి వారత్రిక వేర్కొన్నది.

తమ్మార నిరుద్యోగ సమస్యలకు ముఖ్యంగా పరిష్కరించడం అవసరమని కూడా అయన అన్నారు.

మానసికారోగ్య పథకాలకు కేటాయించిన గ్రాంటు

ఏ రాష్ట్రం వినియోగించుకోలేదని వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ)

మానసికారోగ్య పథకాల కోసం తృతీయ పంచవర్షప్రణాళిక కాలంలో కేటాయించిన 10 లక్షల మొత్తం ఇంతవరకు ఉపయోగించకుండా ఉన్నదని తెలుస్తున్నది.

పంచవర్షప్రణాళిక క్రింద కేంద్రం ఇచ్చే ఈ గ్రాంటు వినియోగానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎటి పథకాన్ని పంపలేదు.

ఇటీవలే ఏర్పాటు చేసిన మానసికారోగ్య సలహా సంఘం ఈ కేటాయింపును ప్రణాళికలో మిగిలిన సంవత్సరాలలో పై పా ఎలా వినియోగం చేసుకోవడమనే విషయాన్ని పరిశీలిస్తున్నది.

మరి 600 మందిని విడుదల చేయనున్నట్టు చైనాసుండి కేబుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ.)

మరో 600 మంది భారత సైనిక బందీలను విడుదల చేయదలచినట్టు తెలియపరుస్తూ చైనీస్ రెడ్‌క్రాస్ నుండి భారత రెడ్‌క్రాస్ సంఘానికి నిన్న ఒక కేబుల్ అందినది.

ఆ సందేశం ప్రకారం ఏప్రిల్ 17వ తేదీ నాడు చైనీయులు కిచుతుకు ఉత్తరాన 131 మంది భారత యుద్ధ ఖైదీలను విడుదల చేస్తారట.

మరో 469 మంది బుమ్‌లా కనుమ వద్ద విడుదల చేస్తారట అయితే తేదీ తెలుపలేదు

విడుదలైన భారత యుద్ధ ఖైదీలు వాలాంగ్ చేరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (పి టి ఐ.)

కిచుతుకు ఉత్తరాన భారత రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించబడిన 145 మంది భారత యుద్ధ ఖైదీలలో 104 మంది మొన్న ఉదయానికల్లా వాలాంగ్ చేరుకున్నారు. తక్కిన 40 మంది నడుచలేని స్థితిలో ఉన్నందువల్ల వారిని హెలికాప్టర్ లో వాలాంగ్‌కు తీసుకు వచ్చారు.

చైనా నిర్బంధం నుండి ముక్తులై వచ్చిన ఈ భారత సైనికు లందరినీ వాలాంగ్ నుండి విమానం ద్వారా ప్రత్యేక శిబిరానికి తీసుకు వెళుతారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం

భారత పోలెండ్ దేశాలమధ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ)

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తిని వినియోగించడంలో సహకరించేందుకై పోలెండు భారత దేశాల మధ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం పూర్తి అయింది.

ఈ ఒప్పందం క్రింద ఉభయదేశాల మధ్య శాస్త్రజ్ఞుల క్షేమార్థికి అవకాశం ఉంటుంది

పోలెండు భారతదేశాల శాస్త్రజ్ఞులకు ఉభయదేశాలలో శిక్షణనిమిత్తం ఇచ్చే స్కాలర్‌షిప్పులను ఈ రెండు ప్రభుత్వాలు యిస్తాయి.

ఇండియా ఆక్షేపణకు పాక్ సమాధానం

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 12, పి టి ఐ.

ఇటీవల కుదుర్చుకున్న పాక్ చైనా పరిహారపు ఒప్పందంపై భద్రతా మండలిలో ఇండియా తెలిపిన ఆక్షేపణకు పాకిస్తాన్ ఇప్పుడు సమాధానం పంపినట్టు తెలుస్తున్నది

పేజీలతో కూడుకొన్న ఆ సమాధానం ఇంచుమించుగా పాక్ విదేశాంగ మంత్రి (శ్రీ) జెడ్ ఎ. భుట్టో ఇటీవల చేసిన ప్రసంగాన్ని లోలో ఉన్నట్టు తెలిసినది.

గ్వాటిమాలా పేరూల మధ్య తిరిగి దౌత్య సంబంధాలు

లిమా, ఏప్రిల్ 12 (ఎ పి)

గ్వాటిమాలాతో తిరిగి దౌత్య సంబంధాలను పెలకొల్పినట్లు పెరూ విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న ఇక్కడ వెల్లడించింది.

సోవియట్ దేశంలో శిశు సంక్షేమం

లెనిన్‌గ్రాడ్, ఏప్రిల్ 12

యూనిసెఫ్ యూరోపియన్ ప్రాంతీయశాఖ డైరెక్టరు జార్జెస్ పిలో ఒక టాస్ విలేఖరితో మాట్లాడుతూ, "సోవియట్ దేశంలో మాతా శిశు సంరక్షణపట్ల గొప్పశ్రద్ధ వహించబడుతూంది" అన్నారు. "సోవియట్ దేశంలో వైజ్ఞానిక కార్యకలాపాల సమన్వయం బాగా పెంపొందింది ఇది, కేంద్ర పరిశోధనాసంస్థలనుండి స్థానిక కేంద్రాలకు గాలెన్ లవరకూ శిశు క్షేమ సంస్థలకుకూడా వర్తిస్తుంది.... పాఠశాలకు వెళ్ళే వయసురాని పిల్లలకు ఉద్దేశించబడిన సోవియట్ సంస్థలు యితర దేశాలకు నుంచి సమానంగా వున్నాయి" అన్నారాయన.

క్రీడలలో జాతి విద్వేషం

న్యూయార్క్, ఏప్రిల్ 12

ఒక్క దక్షిణాఫ్రికా రిపబ్లిక్ లోనే యూరోపియన్ వీర క్రీడాకారులు శ్వేత జాతీయులతో కలసి పోటీలలో పాల్గొనడానికి అధికార యుతంగా నిషేధం వుంది అయితే రాలోవు దక్షిణాఫ్రికన్ ఛాంపియన్ షిప్ పోటీలకు అన్ని జాతుల క్రీడాకారుల పేరూ నమోదు చేయబడాయి అ జేజాతి విద్వేషులు తమ విధానాన్ని మార్చుకున్నారా?

అదు శ్వేత జాతి క్రీడాకారులు తక్కువ వారంటే నిముషాలు ముందు ప్రారంభిస్తారు మే నెల ఎథెన్స్‌లో జరగ నున్న అంతర్జాతీయ పోటీలకు జట్టును పంపి చేయడం కోసమే యీ పోటీలు జరుగుతాయి నల్ల జాతి మేధావులు తమ జట్టు కోసం అ దరిని పాల్గొనవిస్తున్నారు కాని మళ్ళీ అందులో యీజాతి వివక్షత

పాకిస్తాన్ అసెంబ్లీలో గలభా

ఢాకా ఏప్రిల్ 12 పి టి ఐ

ఫిలిమ్ సెన్సార్ షిప్ బిల్లుపై పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో నిన్న అర్ధరాత్రి వరకు సాగిన తర్జనలో ప్రతిపక్ష సభ్యులలో ఒకరైన శ్రీ చౌదరిఫజాల్ ఇలాహి డిప్యూటీ స్పీకర్ ను తిట్టగించి సభ మండి బహిష్కరించబడటంతో ప్రారంభమైన గలభావల్ల వాయిదా వేయవలసి వచ్చినది

డిప్యూటీ స్పీకర్ ఆదేశాన్ని ఉల్లంఘించి ఆ సభ్యుడు అక్షేపణీయమైన వ్యాఖ్యలు చేసిన కారణంగా ఈ గలభా చెలరేగినది

సభ్యులు అనేక పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవదీశారు కాని ఆ గలభాలో ఏమీ వినబడలేదు. బిలు పథమ పఠనాన్ని వోటింగ్‌కు పెట్టవచ్చునా అని అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ పథమ ప్రశ్నించినప్పుడు ఈ గలభా పరాకాష్ఠకు చేరుకున్నది

అప్పుడు ప్రతిపక్ష సభ్యుడు లేచి బిలు బడ్జెట్ తో మళ్ళీ తగలభా ప్రారంభమైనది అప్పుడు స్పీకర్ వచ్చి అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు. ఉభయ సభల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత సభ వాయిదా పడినది

ఆణుశక్తి జలాంతర్గామి

మునకవల్ల సముద్రజలాలు కలుషితమయ్యే ప్రమాదం

కేంబ్రిడ్జి, (మసాచూసెట్స్) ఏప్రిల్ 12 (ఎ పి)

అణుశక్తి జలాంతర్గామి మునిగిపోయినందున సముద్రజలాలు రేడియో ధార్మిక శక్తివల్ల కలుషితం కాగలవనే విషయంలో శాస్త్రవేత్తలు విభిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు

సముద్రగర్భంలో జీవించే ప్రాణికోటి రేడియో ధార్మిక కిరణ ప్రభావంలో నిష్ప్రయోజనమైన సుప్రసిద్ధ జీవశాస్త్రవేత్త సముద్రజలాలు కలుషితం కావడం తథ్యమనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కాని దాని పరిమితిని నిర్ధారణ చేయడానికి కొన్నేళ్లు పట్టవచ్చునని అయన అన్నారు.

అణుశక్తి జలాంతర్గామి పేలిపోయే ప్రమాదమేమీ లేదనే విషయంలో వౌకాదళాధికారులతో అయన ఏకీభవించారు. అయితే రేడియో ధార్మిక శక్తివల్ల సముద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదమే లేదన్న అడ్మిరల్ కార్టి అండర్సన్ తో అయన వ్యతిరేకించారు.

మసాచుసెట్స్ పెన్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లోని వౌకాదళ్ళ నిర్మాణ నిపుణుడు వౌకాదళాధికారుల అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నారు.

కేప్ కాడ్‌లో ఉన్న మహాసముద్ర గర్భ పరిశోధనా సంస్థ సంయుక్తమై రెకర్ సముద్ర జలాలు కలుషితం కాగలవనే అభిప్రాయాన్ని ప్రకటించారు. థేమర్ జలాంతరామిలోని అణుశక్తి యంత్రాల పొంగేకిరణాలు తనకు తెలియనందువల్ల నిర్దిష్టం

ఏవరు విమర్శించినా ఇండియాకు అమెరికా సహాయం ఆగబోదు

రాయబారి గాల్‌బ్రైత్ ప్రకటన

బరోడా, ఏప్రిల్ 12 (పి. టి ఐ.)

ఎవరు ఏవిధంగా విమర్శించినప్పటికీ, ఇండియాకు అమెరికానుండి ఆర్థిక, సైనిక సహాయం కొనసాగకలదని అమెరికారాయబారి శ్రీ గాల్‌బ్రైత్ నేడు ఆశాభావం ప్రకటించారు.

ఇక్కడ యూనివర్సిటీలో జనరల్ డ్యుకేషన్ భవనాలకు ప్రారంభోత్సవం జరిపేనిమిత్తం శ్రీ గాల్‌బ్రైత్ మానంలో నేటిమధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఇండియాకు సహాయ కార్యక్రమం కొనసాగింపువట్ల అమెరికాలో కొందరు విమర్శిస్తున్నారని అయితే ప్రజాస్వామ్య దేశాలలో ఇది అనివార్యమని శ్రీగాల్‌బ్రైత్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇండియా, ఆసియాలోని ఇతర దేశాలు సైనికప్రమాదాన్ని ఎదుర్కొనగలవని రాయబారి ఆశాభావం వెలిబుచ్చారు.

రోస్టావ్ పర్యటన

ఇటీవల ఇండియా, పాకిస్తాన్‌లు సందర్శించిన ప్రెసిడెంట్ కెన్నెడి ప్రత్యేక ప్రతినిధి శ్రీ బాల్టర్ రోస్టావ్ ఆర్థిక సమస్య పరిష్కారం గురించి వచ్చినప్పటికీ, ఆయన నిర్దిష్టమైన ప్రతిపాదనలేవీ తీసుకురాలేదనీ ఇక్కడనుండి మొట్టి ప్రతిపాదనలు తీసుకరాలేదని రాయబారి చెప్పారు.

లావోస్‌లో శాంతి స్థాపనకుగాను ఇండియా ప్రయత్నాలను అమెరికా పూర్తిగా బలపరుస్తున్నదని ఆయన చెప్పారు.

నూతన రాయబారి చెస్టర్ బౌల్స్

ఇండియాలో అమెరికా నూతన రాయబారిగా నియమితులైన చెస్టర్ బౌల్స్ గురించి శ్రీ గాల్‌బ్రైత్ మాట్లాడుతూ, శ్రీ బౌల్స్ వచ్చే జులై 15వ తేదీ వాటికి తమ నూతన బాధ్యతలను స్వీకరించ వలసి ఉన్నదనీ, అయితే కాశ్మీర్ సమస్యతో సహా అనేక విషయాలలో తాను వలుపుతున్న కృషి నిర్వహణపై శ్రీ బౌల్స్ నాకు రాలాలవరకు ఆధారపడి ఉండగలదని అన్నారు.

అమెరికాకు తిరిగి వెళ్ళి ఆధ్యాపకవృత్తిలో తాను స్థిరపడదలచినట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా రాయబారి తెలిపారు.

యూనివర్సిటీ వాన్సలర్ మహారాజా కరణ్‌సింగ్ రావు గైక్వాడ్, వైస్ వాన్సలర్ డాక్టర్ జ్యోతీంద్ర మిహిరా శ్రీ గాల్‌బ్రైత్‌కు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

లైబ్రరీ సైన్సులో సర్టిఫికెట్ కోర్సులు

హైదరాబాదు ఏప్రిల్ 12

లైబ్రరీ సంస్థ (ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ సోసియేషన్) వారు 1963, మే 6వ తేదీనుండి లైబ్రరీ సైన్సులో సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించనున్నారు.

ఈ కోర్సులో ప్రవేశం కోరే అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలి.

లైబ్రరీ సైన్సులో అనుభవం ఉన్నవారికి కూడా ఈ కోర్సులో ప్రవేశాన్నిస్తారు. కోర్సు కాలపరిమితి మూడు నెలలు. అభ్యర్థులు తమ దరఖాస్తులను 1963 మే 4వ తేదీలోగా ప్రధాని ఇతర వివరాలకు, శ్రీ ఆర్. యస్. గాడ్గిల్, లైబ్రరియన్, శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, సుల్తాన్ బజారు హైదరాబాదు అన్నవిలాసానికి వ్రాసి పొందవచ్చు.

శ్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే 24 గంటలలో తమ శరీరము తిరిగి తమ పూర్వోన్నత శరీరముమీద పొంద వలెనున్న డా॥ రావాగా

రితోకలసి సంప్రదించి సంతృప్తి ఆరోగ్యం పొందండి వ్యాధి పరాక్రమము వల్ల వచ్చిన బలహీనతనుపశమింపజేయుటకు ప్రత్యేక గ్యారంటీ చికిత్స పొందండి వీర్యస్థానము అపుకత్వ పొందండి నరముల బలహీనత ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రానా శీఘ్రతతో పరిశీలించగలరు.
వేళలు - ఉ॥ గం॥ 8 నుండి 1, సా॥ 4 నుండి 9-30.

రానా మెడికల్ హాల్
వె యస్ ఎ. బస్‌స్టాండ్ ఎదుట నారాయణగూడ హైదరాబాద్.

కండ్లకు గంతలుకట్టుకొని అమెరికన్ ఐంద్రజాలికుని కారుడ్రైవింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 12

ప్రఖ్యాత అమెరికన్ ఐంద్రజాలికుడు శ్రీ జాన్ కల్వర్ట్ నేడు కండ్లకు గంతలు కట్టుకొని నగరవీధుల గుండా మోటారుకారును నడిపి అంటవగరాల ప్రజలను ఆశ్చర్య సంభ్రమాలలో ముంచెత్తారు.

చార్ మినార్ నుండి జేమ్స్‌స్ట్రీట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకూగల మార్గమంతా బాలుగెడ్డు వరుసలో కిక్కిరిసి నిలబడిన ప్రజలు శ్రీ జాన్ కల్వర్ట్ కారును నడుపుకొని వస్తున్న సమయంలో పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి చార్ మినార్ వద్ద శ్రీ కల్వర్ట్ కండ్ల మీద 50 పైసల్లు విలువగల రెండు సింగపూర్ నాణాలను ఉంచి వాటిపైన గట్టిగా ఆరు వరుసల చేపును చుట్టి కండ్లకు గంతగా కట్టారు.

శ్రీ కల్వర్ట్ నేటి ఉదయం సరిగ్గా గం. 11-10 నిమిషాలకు చార్ మినార్ వద్దనుండి బయలు దేరారు. మదీనా బిల్డింగ్స్ దగ్గర కారుకు అడ్డుగా ఒక దున్నపోతు రావడం ఆయన లాకాచతుర్యంతో కారును ప్రక్కకు తప్పించుకొని వెళ్ళారు. ఆఫ్‌జల్ గంజి చౌరస్తా వద్ద మన్న ట్రాఫిక్ ఐలెండ్ చుట్టూ కారును తిప్పారు.

మొజంజాహి మార్కెట్టు వద్ద రోడుకు అడ్డంగా రెండు మేకలు రాగా అవి కదిలిపోయేవరకూ కారును నెమ్మదిగా పోనిచ్చారు.

మార్కెట్ కాస్సీ రోడ్స్ వద్ద మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కల్వర్ట్‌కు పుష్పమాలాలంకృతులను చేసారు. తిరిగి కిగ్స్‌వే కాస్సీ రోడ్లవద్ద కూడా ఆయన ట్రాఫిక్ ఐలెండు చుట్టూ తన కారును త్రిప్పారు.

శ్రీ కల్వర్ట్ చార్ మినార్ నుండి బయలుదేరి పత్తర్ ఘట్టీ ఆఫ్‌జల్ గంజి మొజంజాహి మార్కెట్ బషీరాబాగ్, టాంక్ బండ్, కింగ్స్‌వే పరోక్షతిరేపి రోడ్డు, ప్యారడైజ్‌లగుండా మహాత్మాగాంధి విగ్రహం వద్దకు చేరుకున్నారు.

నేడు మెళ్ళ దూరాన్ని పయనించడానికి శ్రీ కల్వర్ట్‌కు 20 నిమిషాలు పట్టింది.

నగరపోలీసులు చక్కని బందోబస్తు ఏర్పాటుచేసి ఈ కార్యక్రమానికి ఎటువంటి అంతరాయం కలుగకుండా చూశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేశ్ హోంగార్డ్ దళాల నగర యూనిట్‌కు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం చిత్రంలో పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్, హోమ్‌శాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీ దిల్ సుఖ్ రామ్‌సింగ్ కూడా ఉన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో వ్యవసాయ యూనివర్సిటీ ప్రారంభం

హైదరాబాదు ఏప్రిల్ 12 (ఎ యస్.యస్.)

రాష్ట్రంలో వెలకొల్పదలిచిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వచ్చే విద్యా సంవత్సరం నుండి (1964-65) ప్రారంభంకాగలదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు వెల్లడించారు.

పరిశీలన విలేకరులతో ప్రసంగిస్తూ యూనివర్సిటి బిల్లును పరిశీలించేనిమిత్తం "బిల్లు కమిటీ" మే 1 వ తేదీన సమావేశమవుతుందని వర్షాకాలపు అసెంబ్లీ సమావేశంలో ఈ విషయం చర్చకు వస్తుందని అన్నారు.

వ్యవసాయ యూనివర్సిటీ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చినది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ స్టేట్ మంత్రి శ్రీ రామసుభగ్ సింగ్ వద్ద మంత్రి సమాచారం అందిందని మంత్రి శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

పరిశీలన సంఘ సభ్యులలో ఒకరైన శ్రీ శ్రీ మన్నారాయణ్ కొంతమంది అధికారులతో హైదరాబాదుకు రామన్నారని, ఆయన నగరంలో రెండు రోజులు [ఈ నెల 15,16] ఉంటారని అన్నారు.

రాష్ట్రంలో పంచాయతీ సమితుల విధి నిర్వహణలను పరిశీలించేందుకై శ్రీ శ్రీ మన్నారాయణ్ జిల్లాకు సమీపంలోఉన్న ఒక పంచాయతీసమితిని సందర్శిస్తారని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని, విద్యుచ్ఛక్తి, నీటివనరుల మంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి, ప్రణాళిక, పంచాయత్ రాజులు మంత్రి శ్రీ చెన్నారెడ్డిలను ఆయన కలుసుకొని పంచాయతీరాజ్ పరిశీలకులకు సంబంధించిన విషయాలను చర్చించేందుకై ఒక సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు.

విద్యుచ్ఛక్తి

(1 వ పేజి తరవాయి)

వ్నారని దీనితో విద్యుచ్ఛక్తి పరిస్థితి చాలా వరకు మెరుగు పడగలదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

మొదట రెండు పరిశ్రమలలో అధిక వ్యవసాయోత్పత్తి ప్రాధాన్యం యిచ్చారనీ, అధిక వ్యవసాయోత్పత్తి కృషిలో విద్యుచ్ఛక్తికి గల ప్రముఖ స్థానాన్ని ఇప్పుడు గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు.

కొత్త ఎలెక్ట్రికల్ కంపెనీ స్థాపించినందుకు శ్రీ జి. ఆర్. కృష్ణారెడ్డిని మంత్రి అభినందించి, ఈ కంపెనీ అభివృద్ధి కావడగలదని విశ్వాసం వ్యక్తపరిచారు.

కేవలం లాభార్జన దృష్టితో కాకుండా కొనుగోలు దారులకు సేవ చేయాలనే దృష్టితో వ్యాపారం కొనసాగించాలని శ్రీ వాసుదేవ్ నాయక్ సలహా చెప్పారు.

ఫిలిప్స్ కంపెనీ ప్రాంతీయ విభాగపు మేనేజర్ శ్రీ వి. టి. ఆర్ చంద్రన్ కూడా మాట్లాడారు.

శ్రీ జి. ఆర్. కృష్ణారెడ్డి వందన సమర్పణ చేసారు.

జాతీయ రక్షణనిధికి విరాళం

హైదరాబాద్, ఏప్రిల్ 12

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిశ్రమ కార్మికులు జాతీయ రక్షణ నిధికి 3184 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

అణుజలాంతర్గామి మునకపట్లు కెన్నెడికి రాష్ట్రపతి సానుభూతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి. టి. ఐ.)

"థెషర్" అణుజలాంతర్గామి నష్టమైనందుకు అమెరికా ప్రసిడెంట్ కెన్నెడికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడొక సానుభూతి సందేశాన్ని పంపారు.

"అత్యవసర పరిస్థితి వ్యవహారాల పత్రికా సలహాసంఘం"

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12.

జాతీయ అత్యవసరపరిస్థితి కాలంలో భారత ప్రభుత్వానికి సహాయ సహకారాలను అందించే నిమిత్తం అఖిల భారత పత్రికల సంపాదకుల మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. కె. భట్టాచార్య అత్యవసర పరిస్థితి కాలపు పత్రికా సలహా సంఘాన్నొకదాన్ని స్థాపించినట్టు, మహాసభ కేంద్ర కార్యాలయం నేడు విడుదల చేసిన ప్రకటనలో ఉన్నది.

కమిటీలో ఈ క్రింది సంపాదకులు సభ్యులుగా ఉన్నారు:

1. శ్రీ యల్. యస్. పూకన్ "అస్సాంట్రిబ్యూన్" గౌహతి 2 శ్రీ తుషార్ కాంతి ఘోష్-"అమృత్ బజారు పత్రిక" కలకత్తా. 3. శ్రీ వి.కె భట్టాచార్య-"జనసేవక్" [ప్రధాన సంపాదకుడు] కలకత్తా, 4. డాక్టరు సదిన్ సేన్ "ఇండియన్ నేషన్" పాట్నా, 5. శ్రీ మన్ మోహన్ మిశ్రా "కళింగ" కటక్, 6. శ్రీ యస్.యన్ ఘోష్-"పయనీర్ - లక్నో, 7. శ్రీ యస్. డి. శ్రీ వాత్సవ "భారత్" అలహాబాదు 8. శ్రీ రణ్‌వీర్ సింగ్- "డెయిలీ మిలాప్"-న్యూఢిల్లీ, 9 శ్రీ పి డబ్ల్యు జి కార్నెలాండ్-"నేట్స్‌మన్" కలకత్తా, 10. శ్రీ సత్యబంధుగుప్త-"డెయిలీ తేజ్"- ఢిల్లీ, 11. శ్రీ కుల్దార్ గిరాల్- "విశ్వవీర్ పాదీ" ఢిల్లీ, 12. శ్రీ లాభ్‌సింగ్ నరంగ్, పత్రి "ఫ్రీప్రెస్"- ఢిల్లీ, 13 శ్రీ యస్. ముల్ గోకర్ - "హిందూస్థాన్ టైమ్స్" - న్యూఢిల్లీ 14. శ్రీ ఇ నారాయణన్- "లింక్" న్యూఢిల్లీ, 15 శ్రీ ఎ. కె. జైన్ -"నవ భారత టైమ్స్"- ఢిల్లీ, 16 శ్రీమతి ముకుల్ బెనర్జీ -"మహిళా ప్రగతి సర్ఫార్"- న్యూఢిల్లీ, 17, శ్రీ కె సుబ్రహ్మణ్యం -పి. టి. ఐ- న్యూఢిల్లీ, 18. శ్రీ ఆర్. మాధవన్ నాయర్ -"ది ట్రిబ్యూన్" అంబాలా కంటోన్మెంట్, 19 శ్రీ దురాచాన్ -"ఇండియా న్యూస్", "ఫీచర్ ఎలయన్సు"- న్యూఢిల్లీ, 20. శ్రీ జాఫీర్ హుస్సేన్ సమ్మాని -"డెయిలీసందేశ్ -జమ్మూ, 21. శ్రీ పాల్ సింగ్ మొరేన్ -"ఇండియన్ ఎక్స్‌ప్రెస్"- బొంబాయి 22. శ్రీ యస్. కె జాన్ పోరియా -"ప్రైమ్స్ ఆఫ్ ఇండియా"-బొంబాయి 23. శ్రీ ఎస్ పార్థసారథి-"హిందూ"-, మద్రాస్, 24. శ్రీ బార్లా వెంకటేశ్వర రావు -"ఆంధ్రజ్యోతి"- విజయవాడ, 25. శ్రీ కె. మకుమారన్ -"కేరళ కౌముది" — తిరువేండ్రం, శ్రీ రణ్‌వీర్ సింగ్ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించే నిమిత్తం కూడా ఇటువంటి కమిటీలను రాష్ట్రాలలో నెలకొల్పుతారు.

చిటగాంగ్ రైల్వే కార్మికులపై పోలీసు కాల్పులు

20 మందికి గాయాలు

చిటగాంగ్, ఏప్రిల్ 12 (పి.టి ఐ.)

చిటగాంగ్ రైల్వే ఆవరణలో వేతనాలపెంపుదల కోరిన పదివేల మంది రైల్వే కార్మికులు జారి పాలనాధికారులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు జరిపిన కాల్పులవల్ల దాదాపు 20 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి అని ఇక్కడ విడుదల చేసిన పత్రికా వార్తవల్ల తెలిసింది.

పరిశ్రమ సమూహాన్ని చెదరిపోవాలిందని చేసిన హెచ్చరిక పోలీసులపై ఇటుకాలను రువ్వారని. వారిని చెదర గొట్టడానికి మొదట భాష్పవాయు ప్రయోగం చేసారని ఫలితం కనుపించనందున కాల్పులు జరుపాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంలో అక్కడి కక్కడే దాదాపు వందమంది పోలీసులు అరెస్టు చేసారు.

తూర్పు పాకిస్థాన్ రైల్వే ఉద్యోగుల లీగు పక్షాన పోటీను ఉపసంహరించిన విషయం రైల్వే కార్మికులకు తెలియ నందున, వారు ప్రదర్శనలను కొనసాగించారని ఆ ప్రకటనలో ఉన్నది.

ఇది యిలా ఉండగా తూర్పు పాకిస్తానులోని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు సంబంధించిన విట్టి వార్తలను ప్రకటించరాదని వార్తా పత్రికలపై విధించిన నిషేధ పుటుతరువులను మరో 14 రోజులకు పొడిగిస్తూ తూర్పుపాకిస్తాను ప్రభుత్వం ఉత్తరువులు చేసింది.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు మేయర్ సంతాపం

సికిందరాబాద్, ఏప్రిల్ 12.(ఎ.ఎన్ ఎస్)

రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఎ. వెంకట్రామయ్యకు కల్గిన పుత్రవియోగానికి, విచారాన్ని తెలుపుతూ, కార్పొరేషన్ మేయరు శ్రీనుతి కుముదినీదేవి నేడు ఒక సంతాప సందేశాన్ని ఆయనకు పంపారు.

శ్రీ వెంకట్రామయ్య పెద్ద కుమారుడు శ్రీ ఆలపాటి రామమోహన రావు తెనాలిలో నిన్న మరణించిన విషయం మా పాఠకులకు విదితమే.

మాలినోవిస్కీ తాష్కెంట్ పయనం

బొంబాయి ఏప్రిల్ 12 యు. ఎన్. ఐ.

సోవియట్ రక్షణమంత్రి మార్షల్ మాలినోవిస్కీ, ప్రత్యేక విమానంలో నేటి ఉదయం తాష్కెంట్ బయలు దేరారు. ఆయనతోటి ఆయన భార్య ఉన్నారు. విమానాశ్రయంలో మహారాష్ట్ర హోమ్‌మంత్రి వారికి వీడ్కోలు చెప్పారు.

ఇండోనేషియా రైలు ప్రమాదంలో 28 మంది మరణం

జకార్తా ఏప్రిల్ 12 (రాయిటర్)

జకార్తా బాండుంగు ఎక్స్‌ప్రెస్ నిన్న లోయలోనికి పడిపోయిన కారణంగా 28 మంది ప్రయాణీకులు మరణించారు.

విస్తృత ప్రాతిపదికపై సహాయానికి అవకాశాలు మ్యుగ్యం

వైమానిక రక్షణ వ్యవస్థ ఏర్పాటుపై అమెరికా పత్రిక వ్యాఖ్య

వాషింగ్టన్, ఏప్రిల్ 12 (రాయిటర్)

విస్తృత ప్రాతిపదికపై ఆధునిక వైమానిక రక్షణ వ్యవస్థ ఏర్పాటుకోసం ఇండియా వాంఛిస్తున్న దీర్ఘకాలిక సహాయం గురించి లండన్‌లో కాని వాషింగ్టన్‌లో కాని ఇప్పుడప్పుడే ఎటువంటి హామీ లభించడం సాధ్యపడదని వాషింగ్టన్ పోస్టు సైనిక వ్యవహారాల విలేఖరి వ్రాశారు.

అమెరికా నిర్మించిన మాసర్ సానిక్ లేక నైక్ సానిక్ క్షిపణులు ప్రస్తుతానికి స్టాక్‌లో లేవని, లండన్‌లో వెలిసిన న్నది తక్షణావసరాల గూర్చి అని ఆయన పేర్కొన్నారు.

పరిమితమైన వైమానిక దాడి ప్రమాదాన్ని ఎదుర్కొనే నిమిత్తమే ప్రస్తుత సహాయ చర్యలు ఇండియా వైమానిక దళాలకు ఉపయోగపడగలవని కూడా ఆయన తమ వ్యాసంలో పేర్కొన్నారు.

ఇండియా వైమానిక దళాలకు చెందిన "సి 130 ఫ్లయింగ్ బాక్స్‌కార్" రకాలా విమానాల దళాన్ని ఇంకా శక్తివంతం చేయడానికి ఇండియా రక్షణా వనరాల ఉమ్మడి పరిశీలక సంఘం స్వల్పకాలిక సహాయకా కార్యక్రమాన్ని సిఫార్సు చేసిందని, అమెరికా కూడా రక్షణ సామగ్రి ఉత్పత్తి సహాయం కోసం ప్రస్తుతం స్వల్ప కాలిక సహాయ కార్యక్రమంపై చేసే కేంద్రీకరిస్తున్నదని ఆయన తెలియ చేశారు.

చైనాతో ఇండియాకు శీతల యుద్ధం సాగుతున్న జ్ఞాపకాలు ఇండియాకు అమెరికా సహాయం అభివృద్ధి పోదని అయితే పరిధాని చెప్పారు కాశ్మీర్ సమస్యా పరిష్కారం విషయమై స్పష్టమైన మార్పు ప్రతిపాదనలు లేనే వరకు అమెరికా ఆదనపు సహాయం చేయడం, ఆధునిక రక్షణ ఏర్పాట్లు సమకూర్చడం సాధ్య పడక పోవచ్చునని కూడా ఆయన వ్రాశారు.

ఇండియా వైమానికదళం వ్రాశారంగా బ్రిటిష్‌వారు ఏర్పాటు చేసింది ఇండియాకు లేని తక్షణ సహాయంలో ప్రస్తుతమున్న విమానాలు ఇరవై ఆరు విడిభాగాలు. అనవసు రాడార్లు, ఒక విమానంమండి మరొక విమానంపైకి ప్రయోగించే అమెరికన్ సైడ్‌వైండర్లవంటి క్షిపణులు మొదలైనవి లేవు ఉంటాయని కూడా ఆయన వ్రాశారు.

ఇండియా నైక్ సానిక్ సైడ్‌వైండర్లవంటి క్షిపణులు మొదలైనవి లేవు ఉంటాయని కూడా ఆయన వ్రాశారు.

ఇండియా నైక్ సానిక్ సైడ్‌వైండర్ పద్ధతి క్షిపణులు సమకాలీన పరిస్థితి సాధ్యమైతే ఇండియా కొనుగోలు చేయడానికి అవకాశాలు ఉన్నాయని అయన తెలియ చేశారు.

అమెరికా రక్షణశాఖ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్ నామారా ఇండియాకు సైనిక సహాయాన్ని గూర్చి ఇటీవల లండన్‌కు చెప్పినప్పుడు చర్చించారు

పరధ్యానంగా నడిచే వారిపై చర్యకు నగర పోలీసుల యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 12

జంటనగరాలలో రోడ్ నియమాలు పాటించకుండా నడిచేవారి విషయంలో ట్రాఫిక్ విభాగం పోలీసులు ప్రత్యేక కృషిచేయుటకు సంకల్పిస్తున్నారు

ముఖ్యమైన రోడ్ల మీదనే స్థలాలన్నిటివద్ద పాదచారులు రోడుదాటుటకు గుర్తులు మార్చించడానికి పోలీసులు ఒకపథకం సిద్ధపరచినట్టు తెలుస్తున్నది. ఈ కార్యక్రమం ముగిసి పేవ్‌మెంట్లపై ఆక్రమణలన్నీ తొలగించిన అనంతరం, రోడు నియమాలు పాటించకుండా నడిచేవారి గురించి పోలీసులు చర్య గైకొంటారు

పేవ్‌మెంట్లపై దుకాణాలు పెట్టుకొనుటకు అనుమతించవద్దని పోలీసులు ఇటీవలే మునిసిపల్ కార్పొరేషన్ తీర్మానం చేయడం జరిగింది పోలీసు శాఖ, కార్పొరేషన్ ప్రతినిధులు పేవ్‌మెంట్ ఆక్రమణలలో కొన్నిటిని ఇటీవల పరిశీలించారు. పేవ్‌మెంట్లపైకి తొలగుకని వచ్చిన దుకాణాలకు ఇప్పటికై పెట్టిన కాలపరిమితి ముగిసిన తర్వాత ఆ లైసెన్సులను పొడిగించడం జరగదని కార్పొరేషన్ అధికారులు పోలీసులకు హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

ట్రాఫిక్‌పై గట్టి కంట్రోలు కు ముఖ్యమైన రోడ్లపై వ్రేలు ఇసం వచ్చినట్లు అటూ ఇటూ దాటటానికి అనుమతించరాదనీ, అయితే పరిధాలు, కాలిడ్స్‌కడుచ్చారా పాదచారుల మధ్యలోంచి జరిపిన ప్రచారంవల్ల సత్ఫలితాలు కలగలేదని పోలీసుల ఫిర్యాదులలో ఒకటి.

బొంబాయి మొదలైన ప్రధాన నగరాలలో పాదచారుల విషయంలో పోలీసులు చైర్య గైకొన్నసందర్భంలో అక్కడికక్కడ జరిమానా విధించడానికి పోలీసులకు అధికారం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంలో పేర్కొంటున్నారు. జరిమానా వసూలు రూపాయలని స్పష్టంగా పేర్కొన్నారని, రోడు నియమాలను ఉల్లంఘించిన వారు కానిస్టేబుల్‌కు అక్కడికక్కడ జరిమానా సొమ్మును చెల్లించవలసిన నియమం విధించడం జరిగిందని పేర్కొన్నారు.

రైల్వేల విషయంలోవలె సంచార వ్యాయామం వెలకొల్పడంవల్ల పరిస్థితి మెరుగుపడగలదని భావిస్తున్నారు.

రిజాలు త్రోవుడుబండ్లు సైకిళ్ళు. మొదలయిన శకటాల సంఖ్య విపరీతంగా ఉన్నందున ట్రాఫిక్ కంట్రోల్‌కు పెద్ద ప్రతిబంధకంగా ఉన్నదని పోలీసు అధికారి ఒకరు చెప్పారు.

హైదరాబాదు నగరంలో మూడు లక్షలకు పైగా సైకిళ్ళు, 16 వేల రిజాలు, అయిదువేల త్రోవుడు బండ్లు ఉన్నాయి.

మోటారు కార్లు బస్సులు, ట్రక్కులు మోటారు సైకిళ్ళు మొదలయిన శకటాల సంఖ్య 1 వేలు.

ఢిల్లీ, బొంబాయి మద్రాసు మొదలయిన నగరాలలో రిజాలు, సైకిళ్ళ మొదలయిన శకటాల సంఖ్య అంత యెక్కువ లేదు. కాని యిక్కడ ఆ సంఖ్య పటికేడాది పెరుగుతుంటుంది

మోటారు బండ్ల ట్రాఫిక్ సమస్య యిప్పుడు పరిష్కారమైనదని పోలీసులు భావిస్తున్నారు.

కాగజ్ నగర్‌కు భీమా ఆస్పత్రి

విశాఖ, వరంగల్ ఆదోని పట్టణాలలో కూడా వైద్యశాలల ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి. టి. ఐ.)

ఉద్యోగులు ప్రభుత్వభీమా పథకంక్రింద రాష్ట్రంలో హైదరాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ లలో రెండు ఆస్పత్రులు నెలకొల్పడానికి నిర్ణయించారు. పార్థమిక చర్యలు పూర్తయినాయి.

ప్రమతం బొంబాయి, మదరాసు, బెంగుళూర్ కాన్పూరులలో ఇటువంటి ఆస్పత్రులు ఉన్నాయి. మైసూర్, పంజాబ్ రాష్ట్రాలలో కూడా కొత్తగా రెండు ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు.

విశాఖపట్నంలో ఒక ఆస్పత్రి నిర్మించడానికి, వరంగల్, విజయవాడ ఆదోని పట్టణాలలో కుటీర ఆస్పత్రులు ప్రారంభించడానికి కూడా నిర్ణయించారు.

కొండపిలో గ్రామీణ వలంటీర్ దళం

నెల్లూరు, ఏప్రిల్ 12 (ఎ. ఎన్. ఎస్.)

కొండపి బాకులోని పంచాయతీలలో 1938, ఫిబ్రవరి రెండవవారం వరకూ, గ్రామీణ వలంటీర్ దళంలో 1520 మంది, లేబర్ బ్యాంకులో 720 మంది చేరారు.

ఈ బ్లాకుక్రింద ఉన్న చాలా గ్రామాలలో శ్రమదానం జరిగింది.

రోడ్ల మరమ్మతు, బావులను శుభ్రం చేయడం, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం మొదలైన పనులను ప్రారంభించారు.

సూర్యాపేటలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సూర్యాపేట, ఏప్రిల్ 12

సూర్యాపేటలోని సివిల్ ఆస్పత్రి సిబ్బంది సభ్యులు ప్రపంచఆరోగ్య దినోత్సవాన్ని జరిపారు.

అసిస్టెంట్ సర్జన్ డాక్టరు నియంతుల్లాఖాన్ వాయకత్వాన ఊరేగింపు జరిగింది.

భరంపూర్‌లో పన్నులు నూటికి నూరుపాళ్లు వసూలు

భరంపూర్, ఏప్రిల్ 12

ఆదిలాబాద్ సమితిలోని భరంపూర్ గ్రామ పంచాయత్‌లో 1962-63 పంచత్సరము పన్నులు 1962/81 మార్చి వరకు మొత్తం నూటికి నూరుపాళ్ళు వసూలు చేయబడినవి.

ఐదు కంపెనీలపై దర్యాప్తుకు ఉత్తర్వు

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (పి.టి.ఐ.)

కంపెనీల చట్ట 237 వ సెక్షన్ కింద ఐదు కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తు జరపడానికి భారత ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినట్టుగా నేడు అధికార రీత్యా వెల్లడైనది.

వర్గం చెప్పినదానినిబట్టి ఆ కంపెనీల పేరు ఇవి:

బెనెట్ కోల్మన్ కంపెనీ లిమిటెడ్, సాహు జైన్ లిమిటెడ్, న్యూ సెంటల్ జూట్ కంపెనీ లిమిటెడ్ రోహతాస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అశోకా మార్కెటింగ్ లిమిటెడ్.

ఒక చార్టర్ అకౌంటెంట్ల ఫర్మ్ సీనియర్ సభ్యుడు, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖకు మేనేజ్ మెంట్ అకౌంటింగ్ వ్యవహారాల గౌరవ సలహాదారు అయిన శ్రీ ఎస్. ఎస్. కోఠారీ ఈ దర్యాప్తు కొనసాగించడానికి ఇన్స్పెక్టరుగా నియమితులైనారు.

అశోక మార్కెటింగ్ లిమిటెడ్ విషయంలో శ్రీ చోప్రా కంపెనీల చట్టం 249 సెక్షన్ కింద కూడా ఇన్స్పెక్టర్ గా నియమితులైనారు

కంపెనీ సంస్థ చార్టరు దాతలకు కాని, సభ్యులకు కాని, మరేవ్యక్తులకు కాని మోసగించే ఉద్దేశ్యంతో వ్యాపారం సాగిస్తున్నట్లు లేదా మోసపూరితమైన ప్రయోజనాల సాధనకు యత్నిస్తున్నట్లు భావించినప్పుడు ప్రభుత్వ దానిస్వీకారాలపై దర్యాప్తు సాగించడానికి 237 వ సెక్షన్ వీలు కల్పిస్తున్నది

ఈ 249 సెక్షన్ కింద ఒక కంపెనీ, దాని మేనేజింగ్ ఏజెంటుకు సంబంధం ఉన్నదని భావించినప్పుడు విచారణ రిపోర్టు దానికి వీలుకలదు.

మలేసియా సమాఖ్యపై వచ్చేనెల చర్చలు

కౌలాలంపూర్ ఏప్రిల్ 12 (ఎ. యస్. పి.)

త్వరలో ఏర్పాటుచేయ సంకల్పించిన మలేసియా సమాఖ్యకు సంబంధించిన ఆర్థిక అంశాలపై లండన్‌లో బ్రిటిష్ మలయాల మధ్య మంత్రివర్గ స్థాయిలో వచ్చే నెల సంభాషణలు జరుగుతవని అధికారపూర్వకంగా నేడు ఇక్కడ వెల్లడించారు.

ఈ సంభాషణలలో మలయాతరఫున ప్రధాని వర్తిని నిధివర్గానికి ఉప ప్రధాని రక్షణ మంత్రియైన శ్రీ తన్ శ్రీ రజాక్ నాయకత్వం వహిస్తారు.

స్వరణ్ సింగ్‌తో అస్సాం ముఖ్యమంత్రి చాలిహా చర్చలు

గౌహతి ఏప్రిల్ 12 (పి.టి.ఐ.)

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడు రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ తో 90 నిముషాలకుపైగా చర్చలు జరిపారు.

ఈ చర్చలు పాకిస్తానీల అక్రమ ప్రవేశాల గురించి జరిగినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

(ఈ నెలలో నేడు రాంచీలో జరగనున్న మంత్రివర్గస్థాయి ఐదవ సమావేశంలో స్వరణ్ సింగ్ భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు)

శ్రీ స్వరణ్ సింగ్ నేడు సాయంకాలం ఢిల్లీకి ప్రయాణమైవెళ్ళారు.

బ్రిటన్‌లో రెండు కొత్త అణువిద్యుత్ కేంద్రాలు

లండన్, ఏప్రిల్ 12

బ్రిటన్ కేంద్ర విద్యుత్ ఉత్పత్తి మండలివారు గ్లాన్సెనర్ సైర్ కెర్క్లీలో నిర్మించిన అణువిద్యుత్ కేంద్రం శాలాలు బొగాములను ఉత్పత్తి ఏప్రిల్ 5న (ఆ కేంద్రానికి ఎసారో) ప్రభుత్వ అధికారికంగా ప్రారంభోత్సవం చేయడంతో ప్రపంచ మంతటలో భారీ ఎత్తున అణువిద్యుత్ ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభమైనది. సెలెబ్రిటీ పర్వాటుకు అదే సమయంలో ఎసెక్స్ ప్రాడ్జెక్ట్ అణు విద్యుత్ కేంద్రం ప్రారంభోత్సవం కూడా అధికారికంగా జరిగినది.

జోగిపేటతాలూకాలో పన్నుపసూళ్ళ అవకతవకలు

జోగిపేట ఏప్రిల్ 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిలపై విధించిన పన్నునిధానం పట్వారీలే వసూలు చేయడం అర్థశాస్త్రబాధపడుతున్నారు ప్రస్తుతం ఒక రూపాయికి పన్నెండు అణాలు పన్ను వసూలు చేయాలని చెబుతున్నారు. కాని వసూలుచేయడంలో అయోమయం జరుగుతున్నది ఉదాహరణకు యిరవై రూపాయలు అసలుపన్ను పుంటే స్పెషల్ ధరా రెండణాలు చొప్పున 2-50 కలిపి ఆమొత్తంపైన 22-50 పన్నెండణాల అదనపుపన్ను చొప్పున 16-87 వెచ్చించవలసి ఉమ్మడిపన్ను విధింపు జరుగుతున్నది. పైన అదనంగా లోకల్ సెస్సు విధిస్తున్నారు. ఈకారణాన ఒకరూపాయి రెవెన్యూ కలెక్టరు సుమారు 2 1/2 చెల్లించవలసినవున్నది పన్ను పన్నెండణాలు పెంచగా స్పెషల్ ధరా ఏమిటని. లోకల్సెస్సు అదనంగా విధిస్తున్నారని అడిగే వారుకులేకుండా పట్వారీలు ఈ విధానం తెలియక తహసీల్ అధికారులచుట్టు తిరిగినా అసలువిషయం తెలియడంలేదు ఈ సంవత్సరపు పన్నులను రైతులపై వసూలు చేయవలసినదే అభిప్రాయం తెలియచెప్పవలసినదే అభిప్రాయం తెలిపినను అందుకు వీలులేకుండా పట్వారీలు పంటలు పరిగా పండక ఖర్చులు అధికమైఅసలుపన్ను కట్టేసితిలేనివీదరైతులు ఈ అధికారికపన్నులు చెల్లించుటకు చాలా బాధలుపడుతున్నారు. పన్నెండణాల పన్ను పెంచినపుడు స్పెషల్ ధర అసవరంకాన ప్రభుత్వఅధికారులుపరిశీలించి సవిధంగా వసూలు కావలెనో పట్వారీలకు వివరణలు సూచిస్తూ 0-50 పన్ను చెల్లించే వారికి కలిమినహా యింపును ప్రకటించవలెనని ప్రజలు కోరుతున్నారు.

జోగిపేట రైస్‌మిల్లులో చోరీ

(ఆంధ్రభూమి విలేఖరి)

జోగిపేటలో శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లులో గత శనివారం రాత్రి ఇంతకు పూర్వం కూలిపని చేసే ఒక వ్యక్తి మిలు యొక్క వెనుక భాగం గేటుపై నుండి దూకి గోడౌన్‌లో చొరబడినాడు ఈసంఘటన జరుగుతున్న సమయంలో మిలు వాచ్‌మెన్ చూచి యజమానికి పోలీసు సబ్ఇన్స్పెక్టరుకు సూచన యివ్వగా సబ్ఇన్స్పెక్టరు వచ్చి పై దొంగను కస్టడీలోకి తీసుకున్నారు. తొమ్మిది బస్తాల మిరపకాయ మూడు బస్తాల ధాన్యం మిలులో నుండి పోయినట్లు రిపోర్టు ఇచ్చారు జోగిపేటలో తరచు ఈ లాటి దొంగతనాలు జరుగుతున్నందున పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.



ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈ నెల 12 వ తేదీన నాగార్జునసాగర్ ను సందర్శించి డామ్ నిర్మాణపనిని తనిఖీ చేసినప్పటి దృశ్యం.

ద్విగుణీకృత శక్తితో త్వరితంతో రక్షణ ఉత్పత్తుల హెచ్చింపు

పూనా సభలో శ్రీ వై. బి. చవాన్ ఉద్బోధ

పూనా, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ద్విగుణీకృత శక్తిని ఉపయోగించి రక్షణ ఉత్పత్తిని హెచ్చించాలని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ ఉద్బోధించారు.

ఆయుధ నిర్మాణ యంత్రాగారాల అభివృద్ధి కన్నిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను దృష్టిలో పెట్టుకొని నలిగిన అవసరాన్నికూడా ఆయన నొక్కి చెప్పారు.

దేశరక్షణ యత్నంలో తమ బాధ్యతను గుర్తెరిగి రక్షణఉత్పత్తిని అధికం చేయడానికి ఆయుధ నిర్మాణ కర్మాగారాల ఉద్యోగులు పాటిస్తున్నకృషిని ఆయన ప్రస్తుతించారు

కమతాలతో పోరాడుతూ దురాక్రమణను ప్రతిఘటించాలంటే రెట్టింపుకృషి సాగించవలసి ఉంటుందని ఆయన ఉద్బోధించారు.

రక్షణ మంత్రి మరాఠీలో మాట్లాడుతూ తాను పూనా అనేకసార్లు వచ్చినప్పటికీ ఆయుధ నిర్మాణ కర్మాగారానికి వెళ్ళి పని జరుగుతుండగా చూడటం ఇదే ప్రథమ పర్యాయమని అక్కడ జరుగుతున్న కృషిని చూచి తన ఉత్సాహం ఇనుమడించిందన్నారు

దక్షిణ సైనిక కమాండ్ "జి ఓ సి ఇన్-చీఫ్" మేజర్ జనరల్ చాండ్ యస్. చాస్ రక్షణ మంత్రితో పాటు కర్మాగారాన్ని సందర్శించారు ఆయుధ నిర్మాణ కర్మాగారాలపై డైరెక్టర్ జనరల్ శ్రీ యస్. పవారీ జనరల్ మేనేజర్ శ్రీ యం. యస్ హుక్కు మంత్రికి స్వాగతం చెప్పారు.

కర్మాగారంలో అనేక విభాగాలను సందర్శిస్తూ కేంద్రమంత్రి రెండుగంటల సేపు గడిపారు.

జనరల్ మేనేజర్ శ్రీ డి యస్. శాస్త్రి రక్షణమంత్రి పెంఎస్సో పోజిత్స ఫ్యాక్టరీకి ఇంకా ఇతర అనుబంధ సంస్థలకు తీసుకు వెళ్ళి చూపించారు.

అత్యవసర పరిస్థితి నేర్పడినప్పటి ఫ్యాక్టరీ 24 గంటలూ పనిచేస్తున్నదని సిబ్బంది జాతీయ రక్షణ నిధికి ఇప్పటి వరకు సుమారు ఏడులక్షల రూపాయలు సమర్పించారు,

జోగిపేట మిఠాయి దుకాణాలపై ఆరోగ్య శాఖాధికారుల దాడి

(ఆంధ్రభూమి విలేఖరి)

జోగిపేట ఏప్రిల్ 12

ఇక్కడ జరుగుతున్న శ్రీ జోగేశ్వరాధ ఉత్సవ సందర్భంగా వెలసిన మిఠాయి మొదలగు చిరుతిండి దుకాణాలపై, హోటళ్ళపై జిల్లా ఆరోగ్య అధికారులు పురపాలక సంఘ సిబ్బందివారు దాడి జరిపి అకస్మాత్తుగా దుకాణాలనుండి తీసివేయించారు. చుట్టు పట్ల వాతావరణము బాగులేనందున జాతరవల్ల జరుగు అపరిశుభ్రతవలన పట్టణ ఆరోగ్యంపై ప్రభావం పడకుండుటకు ఈ దాడి జరిపినారు.

శ్రీ కె. సుబ్బారావు

వాణిజ్య, పరిశ్రమవేళాఖ కార్యదర్శిగా పదవీస్వీకారం

హైదరాబాదు, ఏప్రిల్ 12 (ఎ. యస్. యస్)

జనరల్ అడ్మినిస్ట్రేషను శాఖలో సంయుక్త కార్యదర్శి, చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసరు అయిన శ్రీ కె. సుబ్బారావు, వాణిజ్య, పరిశ్రమలశాఖ కార్యదర్శి బాధ్యతలను సయ్యద్ అలీముండి నేడు స్వీకరించారు. శ్రీ సయ్యద్ అలీ రెవిన్యూబోర్డు సభ్యుడుగా నియమితులయినారు.

రజిష్టర్డు రష్యా రాకెట్లు

కైరో, ఏప్రిల్ 12 (ఎ పి)

ఆకాశంలో చాలా ఎతుకు చొచ్చుకొనిపోగల సోవియట్ విమానవిధ్వంసక రాకెట్లను ఐక్య అరబ్ రిపబ్లిక్, ప్రధానమైన పెద్ద కర్మాగారాలపద్ద వేగాలుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలిసింది.

పౌరరక్షణ కృషిలో యువకులకు శిక్షణ

పంజాబ్‌లో శిబిరం ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

పౌర రక్షణ కార్యక్రమాలలో యువకులకు శిక్షణ గరిపే నిమిత్తం భారత యువజన కాంగ్రెస్ ఈ నెల 21వ తేదీనుండి పది రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని రోహతక్‌లో శిక్షణా శిబిరం నిర్వహిస్తుంది.

రైలు పటాలకు ఇరువైపుల అడవి కొట్టివేత

నాగా విద్రోహుల అణచడానికి ప్రభుత్వ నిర్ణయం

గౌహతి, ఏప్రిల్ 12 పి టి ఐ

విద్రోహుల చర్యలను అరికట్టడానికి ఈశాన్య రైల్వేమండల లో అమ్‌డింగ్ మరియానీ సెక్షన్ రైలు పాతరికు ప్రక్కలా అడవిని కొట్టించి వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు రైల్వే మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ధన్‌సిరి, రంగాపూరి స్టేషన్ల మధ్య రైలుపై దాడి జరపడం దురదృష్టకరమని చికాకు, దట్టమైన అడవి ఆవరాలు చూసుకొని విద్రోహులు ఈ విధంగా దాడులు జరప గలుగు తున్నారని ఆయన అన్నారు.

కొన్ని జాగ్రత్తలు తీసుకొనబడుతున్నాయని అందులో ఇది ఒకటని ఆయన స్పష్టీకరించారు.

పత్రిక ప్రచురణకు లలిత కళా అకాడెమీ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 12,

ఆంధ్ర దేశపు ప్రాచీన కళల గురించి ప్రజలదృష్టికి కొనివచ్చి, రాష్ట్రంలో నేటి చిత్రకారుల చిత్రాలను పరిచయం చేసే నిమిత్తం కళాకారులకు సంబంధించి పాణ్మాసిక పత్రికను ప్రచురించుటకు ఆంధ్రప్రదేశ్ లలితా అకాడెమీ నిశ్చయించింది.

అకాడెమీ జనరల్ కౌన్సిల్ సమావేశం గత ఆదివారంనాడు ఇక్కడ ఆంధ్ర పౌరస్వత పరిషత్తు హాలులో జరిగింది

1968-69వ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్రంలోని కళాసంస్థల అనుబంధ నియమావళిని సమావేశంలో ఆమోదించారు.

ఆంధ్ర ప్రదేశ్ చిత్రకారుల చిత్రప్రదర్శనను ప్రతి సంవత్సరం బొంబాయిలో నిర్వహించాలని అకాడెమి సంకల్పించింది. హైదరాబాద్, విశాఖపట్టణం తిరుపతి రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో కూడా ఇట్టి ప్రదర్శన నిర్వహిస్తారు.

ఆంధ్రదేశంలోని నృత్య శిల్పకళపై సచిత్ర గ్రంథ ప్రచురణకు అకాడెమి ఇదివరకే నిశ్చయించింది.

ప్రజ్ఞావంతులైన చిత్రకారులను రాష్ట్రేతర ప్రాంతాలలో శిక్షణ పొందే నిమిత్తం అకాడెమి విద్యార్థి వేతనాలు మంజూరు చేస్తున్నారు,

సూర్యాపేట పరిషత్తు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము

సూర్యాపేట, ఏప్రిల్ 12

సూర్యాపేట హైస్కూల్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ రెవెన్యూశాఖా మంత్రి యస్. రామచంద్రారెడ్డి, హాజరైనారు. సాయంత్రం 8 గంటలకు శ్రీ జి యస్. రెడ్డిగారి అధ్యక్షతన సమావేశం జరిగింది.

శ్రీ కె. రాఘవరెడ్డి (బి.ఎ.బి ఇడి) ప్రధానోపాధ్యాయులు పాఠశాల వార్షిక వివేదికను చదివారు. విద్యార్థి సంఘ కార్యదర్శి సంఘనివేదికను సమర్పించారు. నగరపాలక సంఘాధ్యక్షులు బహుళార్థ సాధక ఉన్నత పాఠశాల తల్లి దండ్రులు సంఘఉపాధ్యక్షులయిన డా॥ కె. శ్రీనివాసస్వామి ఆటస్థళంలో కొరత, పాఠశాలలభవనాల ఇబ్బందులు విద్యార్థులగురించి ఉపన్యసించిరి. జిల్లా కలెక్టర్ శ్రీ అల్లా యాద్ ఖాన్ విద్యార్థుల జీవనం గురించి చెప్పారు. యస్. డి ఎఫ్. విశాఖముగారకు ఈ పాఠశాలవారు ప్రత్యేకశ్రద్ధ చూపి నందులకు పశంసించారు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్. సి. సి. ఆర్. ఆఫీసర్ల శిక్షణాత్మార్వ శిబిరాన్ని గవర్నర్ సందర్శించినప్పటి దృశ్యం.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణకు జర్మనీ సహాయం

బాన్, ఏప్రిల్ 12 (రాయిటర్)

విదేశాల అభివృద్ధికి సహాయంచేసేందుకై ఏర్పాటుచేసిన పశ్చిమ జర్మనీ మంత్రివర్గస్థాయికమిటీ, రూర్కెలా ఉక్కు కర్మాగారపు పనుల విస్తరణ అభివృద్ధికి సహాయపడే నిమిత్తం ఇండియాకు 4 వందల 50మిలియన్ల మార్కుల రుణసహాయాన్ని ఆమోదించినట్టు పశ్చిమజర్మనీ ఆర్థికసహాయక మంత్రిత్వశాఖ నేడు వెల్లడించింది.

రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని నిర్మాణంలో యింతకుముందు ఇచ్చిన రుణాలచెల్లింపు గడువును 1983 నుండి యింకా పొడిగించడానికికూడా ఈ కమిటీ అంగీకరించింది

నగర లో నేడు

నాంపల్లి వ్యాయామ కేంద్రంలో జలియన్ వాలాబాగ్ స్మారక దినం సందర్భంగా సాయంకాలం 6-30 గంటలకు సభజరుగుతుంది. కాశ్మీర్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగుతుంది. రవాణా మంత్రి అహమద్ అలీఖాన్ అధ్యక్షత వహిస్తారు.

మలయా సైన్యంలో 30 శాతం హెచ్చించడానికి చర్చలు

కౌలాలంపూర్, ఏప్రిల్ 12 (రాయిటర్)

మలయా సాయుధ దళాలను 30 శాతం హెచ్చించడానికి సత్వరం సిద్ధమైనదని మలయా సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ సర్ రాడ్నే మూర్ నేడు ప్రకటించారు.

ప్రదర్శన ఫుట్ బాల్ పోటీల్లో

హైదరాబాదు ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ఆట ముగియడానికి రెండు నిమిషాలముందు లభించిన పెనాల్టి గోల్ ఫలితంగా మోహన్ బాగన్ నేడిక్కడ జాతీయ రక్షణనిధి సహాయార్థం జరిగిన ఫుట్ బాల్ ప్రదర్శన పోటీలో ఇ.ఎం.ఇ సెంటర్ జట్టు చేతుల్లో ఓటమి, రప్పించుకొని ఆట డ్రా చేయగలిగినది. స్కోర్ 1-1.

గత బుధవారంనాడు ఆడిన మొదటి మ్యాచ్‌లో హైదరాబాదు యంగ్స్టర్స్ జట్టును 6-0 స్కోరుతో చిత్తుగా ఓడించిన మోహన్ బాగన్ నేడు ఇ ఎం ఇ జట్టుముందు డిఫెన్సులో పడిపోతప్పలేదు ఆటసాగిన 70నిమిషాలలో ప్రతిక్షణంలోను ఇ. ఎం. ఇ. దే పైచేయిగా ఉన్నది. ఇ ఎం ఇ తరపున ముంతాజ్ హుసేన్, విన్సెంట్ పాల్ డిఫెన్స్ లోనుగులేకుండా ఉన్నది. దాసోతోడు విల్లియమ్స్‌చాడి కూడా పటిష్టంగా సాగినది. ఆటప్రారంభమైన ఒక నిమిషంలోనే విలియమ్స్ ఒక గోలు సాధించి తనప్రతిభను చూపాడు. మోహన్ బాగన్ తరపున ప్రభావ ఆటగాళ్ళయిన చున్ని గోస్వామి, జర్నయిల్ సింగ్ వెలవెల పోయారు.

రక్షణ చట్టం అధికారాలు పార్టీ ప్రయోజనానికి వినియోగించరాదు

హింద్ మజ్దూర్ సభ వార్షిక సమావేశంలో శ్రీ గంగాశరణ్ సిన్హా విజ్ఞప్తి

చాల్మియా నగర్ (బీహార్) ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

భారత రక్షణ చట్టంవల్ల సంక్రమించిన అధికారాలను ప్రభుత్వం న్యాయబద్ధంగాను నవ్యంగాను ఉపయోగించుకోవాలని ప్రజా సోషలిస్టు పార్టీ వైర్మన్ శ్రీ గంగాశరణ్‌సిన్హా నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హింద్‌మజ్దూర్ సభ 11వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ రాజకీయ పార్టీని సుప్రతిష్ఠితం చేసుకొనడానికి విశేషాధికారాలు ప్రభుత్వం వినియోగించడం జాతీయ ప్రయోజనాలకు అనుకూలమైనది కాదని ఆయన అన్నారు.

"ప్రసంచ శాంతి పరిరక్షణ, మానవజాతి పురోగతి సాధన అనే మహత్తర కృషిలో ఇండోనేషియా ప్రజలతో పైచారణలు కలసికట్టుగా పనిచేస్తాయి" అని ఆయన అన్నారు.

లీషాన్-చీకి స్వాగతమిచ్చినవారిలో రష్యా రాయబారి కూడా ఉన్నారు.

డాక్టరు సుకర్నోతోపాటు లీషాన్-చీ దంపతులు ఆయన భవనానికి వెళ్ళారు.

వేములవాడ బ్లాకులో గ్రామ వలంటీర్ దళ నాయకుల శిక్షణ శిబిరం

కరీంనగర్, ఏప్రిల్ 12 (ఎ.ఎస్.ఎస్.)

వేములవాడ బ్లాక్ పరిధిలోని, గ్రామవలంటీర్ దళ, దళనాయకుల శిక్షణా శిబిరానికి ప్రజాశిక్షణ ప్రచార శాఖ పర్యాంతీయాధికారి శ్రీ పి. యస్, వి. రావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ శిక్షణాశిబిరం పదిరోజుల పాటు జరుగుతుంది.

ఈసందర్భంలో శ్రీరావు ప్రసంగిస్తూ దేశాని పునాదుల నుండి పటిష్ఠం చేయడానికి, ప్రజాస్వామిక అభివృద్ధి కేంద్రీకరణ వ్యాప్తికి జరుగుతున్న కృషికి ఈ నూతన కార్యక్రమం ఒక సూచన అని అన్నారు.

శ్రీ సంక్షేమాధికారి శ్రీమతి స్వర్ణకుమారి జిల్లాపౌర సంబంధాల శాఖాధికారి శ్రీ యం. వెంకటరమణలు కూడా మాట్లాడారు.

భారత రక్షణనిధికి బ్రిటన్‌లో 230 వేల పౌనుల వసూలు

లండన్, ఏప్రిల్ 12

భారతదేశ రక్షణనిధికి బ్రిటన్‌లో ఇంతవరకూ పౌ 2,30,000 వసూలు చేశారు. దేశమంతటా ఏర్పాటైన కార్యక్రమాల ద్వారానే యీ మొత్తంలో ఎక్కువభాగం వసూలయినది భారత రక్షణనిధికి విరాళాలు పంపించే కార్యక్రమంవల్ల బ్రిటన్‌లోని భారతీయులందరూ పన్నిహితులు కావడం జరిగినదని నిధిసేకరణ సంఘం కార్యదర్శి వినోద ప్రదర్శనల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కామిలా త్యాబ్జీ చెప్పారు. మే, జూనులలో కూడా యీ సంఘం కార్యక్రమాలను ఏర్పాటు చేసినది.

లండనులో ఇటీవల జరిగిన శ్రీమతి నీహారీ చౌధరి చిత్రాల ప్రదర్శనప్రారంభమైన తరువాత కొంచెం సేపట్లోనే అయిదుబొమ్మలను ప్రముఖ కళా విమర్శకుడు, చరిత్రకారుడు శ్రీ ఎ. ఎల్ న్యూటన్ కొన్నారు. శ్రీమతి చౌధరి చిత్రములను ఇండియా, ఆస్ట్రేలియా అమెరికాలలో ప్రదర్శించి వచ్చిన సొమ్మును భారతరక్షణనిధికి విరాళంగా ఇచ్చారు.

లండన్‌లోని ఇండియా హౌస్‌లో జరిగిన ఈ ప్రదర్శనకు శ్రీ న్యూటన్ ప్రారంభోత్సవంచేసి "ప్రదర్శనలోని 30 బొమ్మలనూ కొనడం ద్వారా మంచి పనికి సహాయ పడండి" అని విజ్ఞప్తి చేశారు.

ప్రదర్శన తరువాత భారతీయ చిత్రకళకూ, ఐరోపా సంస్కృతికి గల సంబంధం గురించి శ్రీ న్యూటన్ ప్రసంగించారు. భారతీయ నృత్యమూ పాట కచేరీ జరిగినవి.

ప్లాట్లు అమ్మకానికి

హైదరాబాదులో 460 చ.గ స్థలం, 880చ.గ స్థలం, (2) వెలకు రు. 55 లు అదే వచ్చే 8 గదులు అమ్మకానికి గలవు.

వివరాలకు: కుమార్ బాయర్ 8-6-294 శేక్‌విలాస్, హైదరాబాద్

ప్రకటన

ముషీరాబాద్ వాస్తవ్యులైన శ్రీ ఎమ్. వెంకటస్వామి నాయుడు (తండ్రి కీ॥ శే॥ ఎమ్. రామ్‌దాస్ నాయుడు)మంచి ముషీరాబాద్‌లో "ఎ" వారులో 8వ పరిధిలో మన్న 1-6-21 నెంబరు ఇంటిని కొనడానికి శ్రీకిష్టయ్యగారి భార్య అయిన శ్రీమతి వి. దేవమ్మ ఒక ఒప్పందం వారితో చేసుకున్నారు. ఈ సందర్భంలో శ్రీ ఎమ్. వెంకటస్వామికి ఎడ్వాన్సు కూడా చెల్లించడమైనది. పదరు ఇలు నీరిందరాబాద్ పాట్ బజార్ వాస్తవ్యులైన శ్రీ హాస్మీమల్, పాహుకారీ, వారివద్ద తనఖాలోవున్నది. పదరు ఇంటిపై ఎవరికైనా వాక్కులుంటే వాటిని దిగువ తెలిపిన వారికి ఒకవారం రోజులలోగా తెలియజేయాలి. గడువు తర్వాత వచ్చే అభ్యంతరాలు ఎంతమాత్రం చెల్లవు తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోబడును.

యునైటెడ్ పబ్లిక్ అండ్ గవర్నమెంట్ అక్షనీర్స్ ముషీరాబాద్ (రిజిస్టర్డ్ నెం. 426)

తేదీ : 11-4-68

గృహస్థి

హిందీ అత్యద్భుత సాహసకాపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ఇప్పుడు ప్రదర్శించబడుతోంది

ప్యాలెస్-హైదరాబాద్

అజంతా-సికింద్రాబాద్

రోజుకు 3 ఆటలు : 8-30, 3-30, 9-30

నిర్మాత .... ఎస్. ఎస్. వాసన

దర్శకత్వం.... కిషోర్ సాహు

సంభాషణలు.... పండిట్ ముఖ్ రాంశర్మ

పాటలు .... షకీల్

సంగీతం .... రవి

జిల్లాలలో ముఖ్య కేంద్రాలలో కూడా ప్రదర్శించ బడుతోంది

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 41255

100 కిలోగ్రాముల తూక

శుక్రవారం 12 4 1968		
వన్నవి య్యం కొ॥	62-00	65-00
వన్నవి య్యం పా॥	68-00	71-00
గోడు బియ్యం	49-00	54-50
వర గర్ మావర్		
సైన్	75-60	81-00
కుక్కుళ్ళు కొ॥	49-00	52-00
19 నెం బి॥	53-00	63-00
24 నెం బి॥	64-00	65-00
దుం. కె. కె.	63-00	64-00
కుసుమ బి.	59-00	60-00
ఢిల్లీ కోగాలు	62-00	63-00
కె. 12 బి॥	59-00	60-00
కెల్లా కొన్నలు	43-00	46-00
పప్పు " 2 రకం	82-00	86-00
పచ్చ "	83-00	84-00
నువు	187-00	189-00
పెద్ద కందులు	59-00	62-80
ఎర్ర కందులు	54-00	57-25
పెసలు	45-00	47-50
మినుములు	6[illegible]-00	78-00
పెసగలు	42-00	44-00
ఉలవలు	26-00	27-00
శెల్లం	72-00	80-00
పర్వా	180-00	250-00
పంతపండు కొ॥	54-00	85-00
ఉల్లి గడ	16-00	20-00
గోధుమలు బి॥	55-00	65-00
రకా గోధుమలు		
పక్క	49-00	51-00
కుసుమలు	42-00	44-00
పప్పులు	85-00	105-00
ఖులాతి పలుకు	62-00	70-00
పెద్ద యిలాతి	92-00	93-00
ఆముదాలు	59-00	68-50
తిగింజలు	34-50	37-50
మూవె	15-75	
పెద్ద కందిపప్పు	78-00	80-00
చిన్న కందిపప్పు	70-00	72-00
మినుప పప్పు	98-00	100-00
పెసర పప్పు	34-00	66-00
పెసగ పప్పు	51-00	53-00
పరి పెసగ పప్పు	83-00	85-00
శెనగ పప్పు	50-00	51-00
పనియాలు	46-00	65-00
ఇలాతి కాయ	....	....

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. Editor: Gora Sastry.